ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

ఆదివారం 22-03-2026 పేజీలు : 16

## పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మైనార్టీలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



అందోల్ మార్చి 21(విజన్ ఆంధ్ర ప్రతినిధి) పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శనివారం అందోల్ నియోజకవర్గం వ్యాప్తంగా ముస్లిం మైనార్టీ సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దామోదర రాజనర్సింహ ఈ పవిత్ర ఉపవాస దీక్షలు మీ జీవితాల్లో శాంతి , సుఖం , ఐశ్వర్యం నింపాలని కోరుకుంటూ... రంజాన్ పండుగ ముబారక్ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ , శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

## అక్రమ రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



గంభీరావుపేట మార్చి 21(విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ను శనివారం రోజున పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులుకి పెద్ద కాలువ నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న గంభీరావుపేట కు చెందిన ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసి డ్రైవర్ సూరజ్ ను రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎస్సై పి. అనిల్ కుమార్ తెలిపారు.

## ఎంపీ ఫ్లెక్సీల తొలగింపు దుమారం

- అధికారులపై బీజేపీ ఆగ్రహం

పక్షపాత వైఖరి అవలంబించారంటూ ఆరోపణలు

-విచారణ చేపట్టి చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరిక

5 పేజీలో...

## గాజులరామారం సర్కిల్‌లో ఆస్తి పన్ను ఎగవేతపై ఉక్కుపాదం

డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ ఆధ్వర్యంలో జప్తులు - లక్షల్లో నగదు స్వాధీనం, చెక్కుల స్వీకరణ

4 పేజీలో...

# గిరిజన రోడ్లు బాగుపడేనా?

- రాళ్లు తేలిన కొలమా రహదారి
- ఏజెన్సీలో అధ్వానంగా రహదారులు
- గత పదేళ్లలో పట్టించుకోని టీఆర్ఎస్ సర్కారు ఇప్పుడున్న కాంగ్రెస్ సర్కార్ ది కూడ అదే పరిస్థితి
- పీఎం సడక్ యోజనపైనే ఆశలు





గాదిగూడ, మార్చి 20 (విజన్ ఆంధ్ర):గాదిగూడ ఏజెన్సీలో పలు రహదారులు అధ్వానంగా ఉన్నాయి.రాళ్లూరప్పలతో కనీసం మనుషులు నడవలేని విధంగా తయారయ్యాయి.దీంతో కొండలపై ఉన్న గ్రామాలకు వెళ్లేందుకు గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గాదిగూడ మండల కేంద్రంలోని మారేగాం నుంచి కొలమా బుద్దామహర్ గూడ, ధాబా కే నుంచి పౌనూర్ లోద్దిగూడ గ్రామాలకు రహదారి కరువైంది. మెడిగూడ నుంచి కౌటాల వర్కవహి కొలంగూడ, తదితర గిరిజన గ్రామాలకు గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో తాత్కాలిక రోడ్లు నిర్మించారు.తరువాత అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు,మూడేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రోడ్ల నిర్వహణను పట్టించుకోలేదు. దీంతో రోడ్లు పాడయ్యాయి.రాళ్ల తేలిపోవడంతో వాటిపై కనీసం నడవలేకపోతున్నామని గిరిజనులు వాపోతున్నారు.అదే విధంగా ఝరి నుంచి పిప్రి ఖడికి నుంచి లోకారి బి గ్రామాలకు గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్డు ప్రస్తుతం కనుమరుగైంది.ఆద్మియాన్ కర్నాల్ నుంచి దొంగర్ గాం చిత్తగూడ, బొడ్డిగూడ,షెడవహి శివనరా, హిరపూర్ నుంచి గౌరీ రోడ్డులు కూడా పూర్తిగా దెబ్బతింది.ప్రతి ఏటా ఆదివాసీ గ్రామాల్లో రోడ్లు నిర్మాణానికి రూ.కోట్లలో ఖర్చుపెడుతున్నామని ప్రభుత్వాలు లెక్కలు చూపుతున్నాయి.కానీ,వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఒక్కసారి అధికారులు తమ గ్రామాలకు వచ్చి చూడాలని గిరిపుత్రులు కోరుతున్నారు.ఏటా ఈ సీజన్‌లో రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు పేరిట హడావుడి చేసి తర్వాత పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.ప్రధాన మంత్రి సడక్ యోజన ద్వారా గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో గిరిపుత్రుల్లో ఆశలు చిగురించాయి.అర్జుని కర్నల్ నుంచి ధర్మగూడ,పిప్రి అందుగూడ,పౌనూర్ లొద్దిగూడ, పునాగూడ,అర్జుని మారుగూడ,కుండీ మారుతీగూడ, పరస్వడా బి గ్రామలతో పాటు మిగిలిన గిరిజన గ్రామాలకు మొదటి నుంచి అసలే మంచి రోడ్లు లేవు ఇప్పుడున్న ప్రభుత్వం అయిన మా మారుమూల ప్రాంతమైన గిరిజన గ్రామాలకు మంచి రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.

# నార్నూర్‌లో 24 గంజాయి మొక్కలు స్వాధీనం



- నార్నూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, నిందితుని అరెస్టు, రిమాండ్ తరలింపు
- గంజాయి మొక్కల విలువ దాదాపు 2.4 లక్షలు
- గంజాయి రహిత జిల్లాకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.
- గంజాయి పండించిన వారికి ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు
- ఇన్చార్జి నార్నూర్ సిఐ ఎం ప్రసాద్

15 పేజీలో...

# రంజాన్ పండుగ రోజు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



కొల్లాపూర్ మార్చి 21 : (విజన్ ఆంధ్ర) : మార్చి 21 శనివారం రోజు రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో కొల్లాపూర్ నియోజక వర్గంలోనీ వివిధ మండల కేంద్రాల్లో ఉన్న ఈద్గా ల వద్దకు చేరుకొని అల్లాకు నమాజ్ చేస్తూ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా జటప్రోలు, పెంట్లవెల్లి, కొల్లాపూర్ ముస్లిం సోదరులు మాట్లాడుతూ, ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటామని రంజాన్ మాసం లో మేము నెల రోజులు పవిత్రమైన ఉపవాసాలను కొనసాగిస్తామని ఉదయం సూర్యోదయం నుండి సాయంత్రం సూర్యాస్తమం వరకు ఆహార పానీయాలకు కఠినమైన ఉపవాసాలను పాటిస్తూ ఉంటామని అలా ఉపవాసాలు ఉండడం వల్ల, మానసిక పరివర్తన కలుగుతుందని ప్రేమ దాతృత్వం సమానత్వానికి రంజాన్ పండుగ నిదర్శనం అని ,నెలరోజుల ఉపవాస దీక్ష అనంతరం ఈద్ రంజాన్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకుంటామని శుక్రవారం నెలవంక చంద్రుడు కనిపించడంతో రంజాన్ పండుగ ప్రారంభమైందని శనివారం ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేసుకుని కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో ఇంట్లో చేసుకున్న సేమ్యా పాయసంతో పాటు వనభోజనంలో అందరం సమిష్టిగా కూర్చొని పండుగ వాతావరణం లో భోజనం చేస్తున్నామని, అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు అని వాళ్ళు తెలిపారు.

# ముస్లిం కుటుంబాలకు శుభాకాంక్షలు



1పాల్వంచ మండలం ప్రతినిధి మార్చి21.( విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు రంజాన్ పండుగ సందర్బంగా ఈద్గాలు, మసీదులను సందర్శించి ముస్లిం కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, సర్పంచులు. పాల్గొన్నారు.

# రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపిన పోచారం.



బాన్సువాడ మార్చి 21 (విజన్ ఆంధ్ర) : బాన్సువాడ పట్టణంలో ముస్లిం సోదరు లందరికీ ఈద్ ముభారక్ (రంజాన్ పండుగ శుభాకాంక్షలు) శనివారం తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. రంజాన్ పండగ సందర్భం గా బాన్సువాడ పట్టణ ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలిపిన పోచారం. ఈ కార్యక్రమం లో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల సర్కిల్-55లో ఆహార భద్రతా రిజిస్ట్రేషన్ మేళా ఘన విజయం

## ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 16వ రోజు కార్యక్రమంలో వ్యాపారులకు ఫుడ్ సేఫ్టీపై సమన్వయంతో అవగాహన కల్పించిన అధికారులు



కుత్బుల్లాపూర్, మార్చి 21 (విజన్ ఆంధ్ర): ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా 16వ రోజు జీడిమెట్ల సర్కిల్-55 పరిధిలో నిర్వహించిన ఆహార భద్రతా రిజిస్ట్రేషన్ మేళా ఘనవిజయాన్ని సాధించింది. ఈ మేళా ద్వారా ఆహార వ్యాపారులకు ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించడంతో పాటు, తమ వ్యాపారాలను ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్ మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం అన్నారు. ప్రతి ఆహార వ్యాపారి భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, ఫుడ్ సేఫ్టీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. గిరి బాబు, బిల్ కలెక్టర్లు, ఫుడ్ సేఫ్టీ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొని వ్యాపారులకు నమోదు ప్రక్రియ, భద్రతా మార్గదర్శకాలను వివరంగా తెలియజేశారు. వారి సమన్వయంతో అనేక మంది వ్యాపారులు తక్షణమే నమోదు చేసుకోవడం గమనార్హం. స్థానికులు ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తూ, అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్ల పౌరులకు సౌకర్యవంతమైన సేవలు అందుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ తరహా మేళాలు ప్రజల్లో ఆరోగ్య, భద్రతపై అవగాహన పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



మల్యాల, మార్చి 21 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ శనివారం మధ్యాహ్నం జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత క్షేత్ర పర్యటనలో భాగంగా ఆయన అంజన్న ఆలయానికి చేరుకున్నారు.
కేంద్ర మంత్రి రాకను పురస్కరించుకుని ఆలయ అధికారులు, అర్చకులు మేళతాళాలతో, పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం బండి సంజయ్ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, స్వామివారి పట్ల తన భక్తిని చాటుకున్నారు.
శ్రీ ఆంజనేయ స్వామి వారి గర్భాలయంలో బండి సంజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఆయనకు శాలువా కప్పి, తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం గావించారు. దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ఈ సందర్భంగా ఆయన మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, ప్రముఖ నాయకులు బోయిన్ పల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి, మల్యాల మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు పాల్గొన్నారు. వీరితో పాటు సంకుర్తి తిరుపతి, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, బోట్ల ప్రసాద్, పొనగంటి రమేష్, కొల్లూరు గంగాధర్, పలువురు కార్పొరేటర్లు మరియు బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# సాయిబాబా నగర్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

## - ముస్లిం సోదరులతో కలిసిన కూన శ్రీశైలం గౌడ్

## సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా ఈద్ పండుగ -- మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు




కుత్బుల్లాపూర్, మార్చి 21 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సాయిబాబా నగర్‌లో రంజాన్ పర్వదిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ముస్లిం మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఈ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పవిత్రమైన ఈద్ పండుగ ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ పండుగ అనేది కరుణ, ఉదారత, ఐక్యత వంటి గొప్ప విలువలను మనకు గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. సమాజంలో సోదరభావాన్ని పెంపొందించే ఈ పర్వదినం ప్రతి ఇంటిలో శాంతి, సౌభాగ్యం, సమృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండి అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నారు. అదేవిధంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాంద్ భాషా, ఖలీల్, బహదూర్ ఖాన్, గౌస్ ఖురేషి, బబ్లు, సలీం, రజాక్ బాయ్, ముజాహిద్, ఆసిఫ్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, సిహెచ్ బుచ్చిరెడ్డి, మన్నే రాజు, సంజీవ్, శంకర్, టైగర్ రాములు తదితరులు హాజరయ్యారు. రంజాన్ వేడుకలు ప్రాంతంలో సోదరభావాన్ని ప్రతిబింబిస్తూ సత్సంబంధాలను మరింత బలపరిచినట్లు స్థానికులు తెలిపారు.

# గొంగులూర్‌లో ఉచిత మెడికల్ క్యాంపు



చౌటకూర్, మార్చి 21 (విజన్ ఆంధ్ర): పుల్కల్ మండలం పరిధిలోని గొంగులూర్ గ్రామంలో ఈ రోజు భాస్కర్ మెడికల్ కాలేజీ యూనివర్సిటీ మార్థోమ్ వాలంటరీ ఏవంజెలిస్ట్స్ అసోసియేషన్ (హైదరాబాద్) ఉచిత మెడికల్ చెకప్ క్యాంపు నిర్వహించింది. గ్రామస్తులు, మహిళలు, పిల్లలతో సహా వందలాది మంది హాజరై, రక్తపరీక్షలు, రక్తపోటు (బీపీ), చక్కెర (షుగర్) చెకప్‌లు చేయించుకున్నారు. వైద్యులు ఆరోగ్య సలహాలు ఇచ్చి, అవసర మందులు పంపిణీ కూడా చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ యాదగిరి, ఉపసర్పంచ్ శ్రీకాంత్ గౌడ్, చాకలి నర్సింహులు, డాక్టర్ షేర్రీ మాథస్, డాక్టర్ శుభ, డాక్టర్లు ఉష, జెరిన్ మామాచాన్, ఏగ్ డేవిడ్ పాస్టర్ మార్తామా పాల్గొన్నారు.

# తాడ్డన్‌పల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఆలస్యం..

**-నిధులు ఉన్నట్టా లేనట్టా ....?**

**గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఏఈఓలకు అడిగినా నిధుల వివరాలు ఇవ్వడం లేదని.....**



చౌటకూర్, మార్చి 21(విజన్ ఆంధ్ర): చౌతకూర్ మండలం తాడ్డన్‌పల్లి గ్రామ పంచాయతీలో 2023లో మంజూరైన ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఇంకా ప్రారంభం కాలేదు. గ్రామసభల్లో ప్రణాళిక ఏర్పడినప్పటికీ, ఏ నిర్మాణ పనులు కనిపించడం లేదు. ఈ హాల్ కోసం విడుదలైన నిధులపై స్పష్టమైన సమాచారం లేకపోవడంతో స్థానికుల్లో అ ఎం ఆర్ పి ఎస్ చౌటకూర్ మండల అధ్యక్షులు ఎర్రోళ్ల రమేష్ మాదిగసంతృప్తి ఏర్పడింది. గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఏఈఓలకు అడిగినా నిధుల వివరాలు ఇవ్వడం లేదని గ్రామస్తులు ఫిర్యాది చేస్తున్నారు. చౌటకూర్ మండలం ఎం.ఆర్.పి.ఎస్. కమిటీ తరపున జిల్లా అధికారులకు మనవి సమర్పించింది. “2023లో మంజూరైన ఎస్సీ కమ్యూనిటీ హాల్ కోసం విడుదలైన నిధులు ఎలా ఉపయోగించారు లేదా ఎక్కడ ఉన్నాయి. దీని గురించి విచారించి, త్వరగా పరిష్కరించాలి” అని కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ హాల్ నిర్మాణం జరిగితే గ్రామంలోని ఎస్సీ సముదాయానికి సమావేశాలు, కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని స్థానికులు ఆశిస్తున్నారు. అయితే, నిధుల దుర్వాడకం జరిగిందా లేక నిర్మాణానికి అడ్డంకులు ఉన్నాయా అనే ప్రశ్నలు గ్రామంలో మొలకెత్తాయి. ఎం.ఆర్.పి.ఎస్. కమిటీ జిల్లా కలెక్టర్‌కు కూడా కాపీ పంపింది. గ్రామ పంచాయతీ సెక్రటరీ సంప్రదించగా “అధికారులతో మాట్లాడి సమాచారం తెలియజేస్తాం” అని చెప్పారు. ఈ సంగతి తెలిసిన వెంటనే కమిటీ సభ్యులు “చట్టపరమైన చర్యలు తీసుకుంటాం” అని హెచ్చరించారు. జిల్లా ఏఓ, డీఈఓలు త్వరిత చర్యలు తీసుకుంటారని ఆశ.

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

**ఫాక్ సాగర్ మజీద్‌లో ఆధ్యాత్మిక సందడి...**

**-ఐక్యతకు ప్రతీకగా నమాజ్**





కుత్బుల్లాపూర్, మార్చి 21 (విజన్ ఆంధ్ర): పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సుభాష్ నగర్ ఫాక్ సాగర్ వద్ద గల మజీద్‌లో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మజీద్ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. చిన్నా పెద్దా తేడా లేకుండా భారీ సంఖ్యలో భక్తులు హాజరై నమాజ్‌లో పాల్గొన్నారు. పండుగ సందడి నడుమ భక్తులు పరస్పరం ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు. ప్రార్థనల అనంతరం మజీద్ పరిసరాలు ఆనందోత్సాహాలతో నిండిపోయాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ ముస్లిం సోదరులకు హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పర్వదినం శాంతి, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతను పెంపొందించే ఈ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ప్రాంత ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తం కార్యక్రమం భక్తి, ఆనందం, ఐక్యతను ప్రతిబింబిస్తూ ఘనంగా కొనసాగింది.

# ముందుచూపుతో గ్రామంలో బోరింగులు బాగుచేయిస్తున్న సర్పంచ్ చింతకుంట్ల మనోజ్



తుంగతుర్తి మార్చి21( విజన్ ఆంధ్ర ) వేసవి కాలం సమీపిస్తున్న వేళ తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టిన యువ నాయకుడు, గ్రామ సర్పంచ్ చింతకుంట్ల మనోజ్ గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తాగునీటి విషయంలో అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాల వల్ల రాబోయే రెండు నెలల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గ్రామంలోని పలు బోరింగులను మరమ్మతు చేయిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు వాడిన పాత బోరింగులను మళ్లీ వినియోగించాల్సిన పరిస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలకు శాశ్వత తాగునీటి సదుపాయాలు కల్పించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా సరైన చర్యలు తీసుకోకపోవడంతో, స్థానిక ప్రజాప్రతినిధులే బాధ్యత తీసుకుని సమస్యలను పరిష్కరించే పరిస్థితి ఏర్పడిందని పేర్కొంటున్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించి, ముందుచూపుతో బోరింగులను బాగు చేయిస్తూ తాగునీటి కొరత లేకుండా చర్యలు చేపడుతున్న సర్పంచ్ చింతకుంట్ల మనోజ్ సేవలను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# శాంతి, ప్రేమ, కరుణకు ప్రతీక రంజాన్- సర్పంచ్ మధుగు రామేశ్వర్



మర్పల్లి, మార్చి 21 (విజన్ ఆంధ్ర) వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకున్నారు. అనంతరం గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో ఈద్గా వద్దకు చేరుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలను కొనసాగించారు. చిన్నారులు, యువకులు కొత్త దుస్తులతో సందడి చేస్తూ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఈ సందర్భంగా సర్పంచ్ రామేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతి, ప్రేమ, కరుణకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు పాటిస్తూ ఆత్మపరిశుద్ధి సాధించే ఈ పర్వదినం మానవతా విలువలను పెంపొందించేదిగా ఉంటుందని తెలిపారు. అన్ని మతాల ప్రజలు కలిసికట్టుగా పండుగలను జరుపుకోవడం ద్వారా సామాజిక ఐక్యత మరింత బలపడుతుందని అన్నారు. ఈద్గా వద్ద ప్రత్యేక నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఆప్యాయంగా పలకరించుకున్నారు. హిందూ, ముస్లిం సోదరులు కలిసి పండుగను జరుపుకోవడం మర్పల్లి ప్రాంతంలో ఉన్న సౌభ్రాతృత్వానికి నిదర్శనమని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు సమాజంలో శాంతి, సౌహార్ద్రం నెలకొనాలని ప్రార్థనలు చేశారు. రంజాన్ పండుగ ఆధ్యాత్మిక వాతావరణంలో, సామరస్య భావంతో అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పుల ప్రభు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుభాష్ యాదవ్, మాజీ సర్పంచ్ పాండు నాయక్, దివాకర్, రవీందర్ రెడ్డి, నర్సింలు యాదవ్, జాఫర్, చాంద్ పాషా, బషీర్, షెరల్లి, కాజా తదితరులు పాల్గొన్నారు. అలాగే ముస్లిం మత పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పండుగను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

## “రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు”



చౌటకూర్ మార్చి 21( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండలం వివిధ గ్రామాలలోని వేరువేరుగా పవిత్ర రంజాన్ పర్వదినం ముగింపు సందర్భంగా ప్రతి ముస్లిం సోదరులు ఈ రోజు వరకు 30 రోజుల పాటు ఉంచిన ఉపవాస దీక్షల తర్వాత ఆనందోత్సాహాలతో ఈద్-ఉల్-ఫితర్ పండుగను పూర్తి భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ నెల పూర్తయిన తర్వాత ఈ పర్వదినం సందర్భంగా ప్రతి ముస్లిం సోదరుడు ఇఫ్తార్ విందు, ఈద్‌గాహ్ ప్రార్థనలు మరియు దానధర్మాల ద్వారా ఆధ్యాత్మిక సంతృప్తిని, సామాజిక సౌభ్రాతృత్వాన్ని పొందుతున్నారు.

# గాజులరామారం సర్కిల్‌లో ఫుడ్ సేఫ్టీ రిజిష్ట్రేషన్ మేళా విజయవంతం



**- వ్యాపారులకు లైసెన్సులు, పన్నులు, పారిశు ధ్యంపై సమగ్ర అవగాహన**

**- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 16వ రోజు కార్యక్రమం**

కుత్బుల్లాపూర్, మార్చి 21 (విజన్ ఆంధ్ర): గాజులరామారం సర్కిల్ పరిధిలో 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం 16వ రోజు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ రిజిస్ట్రేషన్ మేళా ఏర్పాటు చేసి, ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ మేళాలో ఫుడ్ వ్యాపారులు తప్పనిసరిగా ఫుడ్ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్ పొందడం, ప్రాపర్టీ ట్యాక్స్‌ను సమయానికి చెల్లించడం వంటి నిబంధనలను అధికారులు వివరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార భద్రతా ప్రమాణాలను పాటించడం ప్రతి వ్యాపారి బాధ్యతగా పేర్కొన్నారు. అలాగే దుకాణాలు, వ్యాపార ప్రాంగణాల్లో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేసేందుకు రెండు డస్ట్‌బిన్లు (ట్విన్ బిన్స్) ఏర్పాటు చేయాలని సూచించారు. పరిశుభ్రతను కాపాడడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆఈవీ) నిఖిల్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ చి. స్వాతి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పవన్ తదితర అధికారులు పాల్గొని వ్యాపారులతో నేరుగా మాట్లాడి సందేహాలను నివృత్తి చేశారు. అధికారులు చేపట్టిన ఈ కార్యక్రమానికి వ్యాపారుల నుంచి మంచి స్పందన లభించింది.

# గాజులరామారం సర్కిల్‌లో ఆస్తి పన్ను ఎగవేతపై ఉక్కుపాదం





**డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ ఆధ్వర్యంలో జప్తులు - లక్షల్లో నగదు స్వాధీనం, చెక్కుల స్వీకరణ**

గాజులరామారం, మార్చి 21 (విజన్ ఆంధ్ర): గాజులరామారం సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను బకాయిల వసూళ్లపై అధికారులు కఠిన చర్యలు ప్రారంభించారు. డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ ఆధ్వర్యంలో పన్నులు చెల్లించని భవనాలను గుర్తించి జప్తు చర్యలు చేపట్టారు. ఈ మీదకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా డాకెట్ నంబర్ 1513 కింద రూ.1,54,076 నగదు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా రూ.69,504 బకాయిలు చెల్లించకపోవడంతో సంబంధిత ఆస్తిని జప్తు చేసినట్లు అధికారులు తెలిపారు. మరో ఘటనలో గాజులరామారం ప్రాంతంలోనే రూ.50,118 మొత్తాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇక కె గ్రిల్ రెస్టారెంట్ వద్ద జప్తు చర్యలకు వెళ్లగా, యజమాని రూ.1,90,246 విలువైన పోస్ట్ డేటెడ్ చెక్కును (గురువారం) 24-03-2026 తేదీతో అధికారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొని విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. సర్కిల్ పరిధిలో ఇంకా ఆస్తి పన్ను బకాయిగా ఉన్న భవన యజమానులు తక్షణమే తమ బకాయిలను చెల్లించాలని డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ హెచ్చరించారు. పన్ను చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

# విద్యాశాఖకు అరకొర నిధులు...



**-. బడ్జెట్‌పై యుఎస్ఎఫ్ఐ ఆగ్రహం**

**- మేనిఫెస్టో హామీలకు విరుద్ధంగా కేటాయింపులు**

**-- విద్యారంగ అభివృద్ధి ఎలా సాధ్యం?**

**- మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎం. చంద్రకాంత్**

పేట్ బషీరాబాద్, మార్చి 21 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 బడ్జెట్‌లో విద్యాశాఖకు తీరని అన్యాయం జరిగిందని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎం. చంద్రకాంత్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, మొత్తం రూ. 3,24,234 కోట్ల బడ్జెట్‌లో విద్యాశాఖకు కేవలం రూ. 26,674 కోట్లు మాత్రమే కేటాయించారని, ఇది మొత్తం బడ్జెట్‌లో 8.2 శాతానికి పరిమితమైందని తెలిపారు. ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 15 శాతం కేటాయింపు హామీకి ఇది పూర్తిగా విరుద్ధమని ఆయన విమర్శించారు. మూడోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కూడా విద్యారంగంపై నిర్లక్ష్యం కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. గత ఏడాది కేటాయింపులతో పోలిస్తే కేవలం 0.62 శాతం మాత్రమే పెంపు జరగడం ద్వారా విద్యారంగంలో అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. జాతీయ స్థాయిలో కొఠారి కమిషన్ సూచించిన 30 శాతం కేటాయింపులు, అలాగే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న 15 శాతం లక్ష్యాలతో పోలిస్తే ప్రస్తుత కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీరాజ్, ఆశ్రమ, మోడల్, గురుకుల, కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని, వాటి అభివృద్ధికి తగిన నిధులు కేటాయించడం అత్యవసరమని అన్నారు. అలాగే ఉపాధ్యాయులకు 2003 జూలై 1 నుంచి అమలు చేయాల్సిన పీఆర్సీ, నాలుగు డీఏలు, పెండింగ్ బిల్లులు, సమగ్ర శిక్ష నిధులు, కేజీబీవీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బంది, ఉపాధ్యాయుల వేతనాల పెంపు వంటి కీలక అంశాలు బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం తీవ్ర నిరాశ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగాన్ని బలోపేతం చేయాలంటే తక్షణమే కేటాయింపులను పెంచి, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది.



# ఆపదలో ఆత్మీయులుగా'....

**స్నేహితురాలి కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సాయం**

నల్లబెల్లి,మార్చి21(విజన్ ఆంధ్ర ): చిన్ననాటి కాలంలో తమతో చదువుకున్న స్నేహితురాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సాయం అందజేసి 'ఆపదలో ఆత్మీయులుగా' నిలిచారు. 2002-03లో నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వారితో పాటు విద్యను అభ్యసించిన శంషాబాద్ గ్రామానికి చెందిన కొలిపాక విజయ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న పూర్వ స్నేహితులు కలిసి శనివారం గ్రామానికి వెళ్లి స్నేహితురాలు విజయ చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. రూ.30 వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి అండగా ఉంటామని భరోసా అందించారు.ఈ కార్యక్రమంలో ముత్యాల రాజేందర్,రామిని నాగరాజు,పెరుమాండ్ల శ్రీనివాస్,ఎస్.అశోక్, పులిగుజ్జుల రాజు, మామిడి రాజు,వప్పు రేణు, తండా సంపత్,బి.సుమలత, పి.సుమలత తో పాటు పలువురు స్నేహితులు ఉన్నారు.

# డయాలసిస్ రోగులకు ఇబ్బందులు ఉండనివ్వం: ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల,మార్చి 21 (విజన్ ఆంధ్ర): డయాలసిస్ రోగులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపడతామని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అక్కడ నెలకొన్న పరిస్థితులను సిబ్బంది ద్వారా తెలుసుకుని రాష్ట్ర వైద్య విధాన జిల్లా అధికారి అనురాగిణి (డీసీహెచ్ఎస్)తో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను వివరించారు. రోగులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలను కల్పించాలని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పాలియేటివ్ కేంద్రాన్ని కూడా పరిశీలించిన ఎమ్మెల్యే, డయాలసిస్ సేవలను అక్కడికి మార్చేడి చేసే దిశగా చర్యలు చేపడతామని వెల్లడించారు. నేడు (ఆదివారం) చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం, పాలియేటివ్ విభాగాలను డీసీహెచ్ఎస్ అనురాగిణి స్వయంగా పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాములుగౌడ్, మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, నాయకుడు మద్దెల చింటు తదితరులు పాల్గొన్నారు.



# తానూర్ లో ఘనంగా ఈద్ పండుగ వేడుకలు

? తానూర్,మార్చి 21(విజన్ ఆంధ్ర) : మండల కేంద్రమైన తానూర్ తోపాటు మండలంలోని కోలూర్, మొగిలి, జవులా(బి), నందిగాం, దాగం తదితర గ్రామాల్లో ఈద్ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి, ముస్లిం సోదరులందరూ ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకున్నారు, ప్రార్థనల అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ఆలింగనం



## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

నల్లబెల్లి, మార్చి21(విజన్ ఆంధ్ర): ఈదుల్ ఫితర్ (రంజాన్) పర్వదిన వేడుకలను మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని ఈద్గా ప్రాంగణంలో ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో పండుగను ఘనంగా ఆచరించారు.రంజాన్ పండుగ ప్రాముఖ్యత గురించి మత గురువు మొహమ్మద్ ఇనముల్ హక్ వివరించారు.కఠోర ఉపవాస దీక్షలు ముగిసిన అనంతరం వచ్చే రంజాన్ వేడుక మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. మసీదులు ప్రత్యేక ప్రార్థనలతో మార్మోగాయి. మహ్మద్ ప్రవక్త బోధించిన అంశాలను మతపెద్దలు ఉపదేశించారు. ప్రత్యేక వస్త్రధారణ, సంప్రదాయ దుస్తులతో ముస్లింలు సందడి చేశారు.ఈ సందర్భంగా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వయస్సు, కుల, మత తారతమ్యం లేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మత పెద్దలు నన్నెసాహెబ్, షబ్బీర్, అక్బర్, నాసర్,ముస్తఫా, సద్దాం హుస్సేన్,ఉస్మాన్, యాకూబ్, అఫ్జల్, వాజీద్, హైమద్, అజారొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా రంజాన్ సంబరాలు



- ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ... ఎమ్మెల్యే వివేకానంద్
- మల్లంపేట ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే -- ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

దుండిగల్, మార్చి 21: (విజన్ ఆంధ్ర): పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జీహెచ్ఎంసీ దుండిగల్ ప్రాంతం మల్లంపేట గ్రామంలోని ఈద్గా వద్ద నిర్వహించిన ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక ప్రార్థనలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగ ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొంటూ, ఉపవాస దీక్షలు మనిషిలో సహనం, నియమం, దాతృత్వం వంటి ఉన్నతమైన విలువలను పెంపొందిస్తాయని చెప్పారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గత పన్నెండేళ్లుగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రార్థనా మందిరాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. మల్లంపేట ఈద్గా అభివృద్ధికి మరింత చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉస్మాన్, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మాదాసు వెంకటేశం, హన్మంత్ రావు, అర్కల అనంతస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు ఎస్.వి. సురేందర్ రెడ్డి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెన్ పహాడ్‌లో భక్తిశ్రద్ధలతో ముస్లింల సామూహిక ప్రార్థనలు



పెన్ పహాడ్, మార్చి21(విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలోని ఈద్గా వద్ద శనివారం ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకలకు మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. హాఫీస్ సాబ్ షహదాత్ హుస్సేన్ ఆధ్వర్యంలో సామూహిక ప్రార్థనలు జరిగాయి, ఈ సందర్భంగా ఆయన ఖురాన్ పఠించి భక్తి భావాన్ని చాటారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు 'అలై-బలై' (ఆలింగనం) చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుని ఆనందంగా గడిపారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై కస్తాల గోపి కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మజీద్ కమిటీ సభ్యులు భక్తుల కోసం అన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

# ఎంపీ ఫ్లెక్సీల తొలగింపు దుమారం

- అధికారులపై బీజేపీ ఆగ్రహం
- పక్షపాత వైఖరి అవలంబించారంటూ ఆరోపణలు
- విచారణ చేపట్టి చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరిక



కుత్బుల్లాపూర్, మార్చి 21 (విజిల్ ఆంధ్ర): మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని సుచిత్ర సెంటర్ సహా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగించడం రాజకీయంగా దుమారం రేపింది. ఈ ఘటనపై (బీజేపీ) నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మెద్చల్-మల్కాజిగిరి జిల్లా జనరల్ సెక్రటరీ గిరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అధికారుల చర్యలను ఖండించారు. ఇతర పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను అలాగే ఉంచి, ప్రజల చేత ఎన్నుకోబడిన ఎంపీకి సంబంధించిన ఫ్లెక్సీలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని తొలగించడం పక్షపాత వైఖరికి నిదర్శనమని ఆరోపించారు."ఇది కేవలం ఎంపీ ని అవమానించడం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యానికి కూడా అవమానం అన్నారు. ఈ చర్యల వెనుక ఉన్న అధికారులపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేకపోతే బీజేపీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని హెచ్చరించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, ఎవరి ఆదేశాలతో ఫ్లెక్సీల తొలగింపు జరిగిందో వెల్లడించాలని, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తదనంతరం బీజేపీ నాయకులు డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కట్టా కుమార్, గరిగె శేఖర్, పులి బాలరాం, కంది శ్రీరాములు, భీమ్ రాజ్, నల్ల జై శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దీక్ష స్వాముల సామూహిక మహా మండలపూజ అష్టోత్తర శతకుండాత్మక

బాన్సువాడ మార్చ్ 21: (విజన్ ఆంధ్ర )బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో ,శనివారం హనుమాన్ దీక్ష పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ దుర్గా ప్రసాద్ స్వామిజి ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి దీక్ష స్వాముల సామూహిక మహా మండలపూజ, అష్టోత్తర శతకుండాత్మక (108) సుందరకాండ పారాయణ సహిత 162వ హనుమాన్ మహాయజ్ఞంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , పోచారం శంభు రెడ్డి ప్రేమల దంపతులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఈ ఆంజనేయస్వామి దీక్ష స్వాముల సామూహిక మహా మండలపూజలో పాల్గొన్న బాన్సువాడ పట్టణ,నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## మార్చి 30న ఇందిరా పార్కు సాక్షిగా 'దళితుల పోరు గర్జన': గూడెపూరి ఉపేందర్

పెన్ పహాడ్, మార్చి 21(విజన్ ఆంధ్ర) ఎస్సీ వర్గీకరణ సాధన, మాదిగ సామాజిక వర్గ సమస్యల పరిష్కారం కోసం మార్చి 30న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన 'మహా నిరాహార దీక్ష' పోస్టర్‌ను శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపూరి ఉపేందర్ మాట్లాడుతూ.. మాదిగ బిడ్డల ఆత్మగౌరవం, ఆర్థిక విముక్తి కోసం ఈ దీక్షను చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా ?12 లక్షల ఆర్థిక సాయం, ఎస్సీ కార్పొరేషన్‌కు15,000 కోట్ల నిధుల కేటాయింపు, 25% ఉచిత విద్య, భూ హక్కుల కల్పన వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం ఆగదని, ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి ఈ దీక్షను



విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్, కనుక జానయ్య, దుబ్బ రమేష్, కత్తి రవీందర్, చింత సైదులు, బులికొండ శ్రీను, చిన్నపంగి నాగరాజు, మచ్చ నాగరాజు, గద్దల నవీన్ పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ ను ఘనంగా నిర్వహించుకున్న ముస్లిం సోదరులు

కొడిమ్యాల(విజన్ఆంధ్ర ) పూడూర్ గ్రామ శివారులోని ఈద్గా వద్ద రంజాన్ పర్వదినాన్ని చుట్టుపక్కల గ్రామస్తులు అందరూ కలిసి ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కడారి మల్లేశం, ఉప సర్పంచ్ ఎడమల పెల్లి సంతోష్ కుమార్, అనుమాండ్ల అజయ్,మైనారిటీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ షాదుల్లా పాల్గొన్నారు. నమాజ్ అనంతరం గ్రామస్తులతో సోదరభావంతో ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుక ప్రేమ, ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచింది.

# 22న గెట్ టు గెదర్: సింగరేణి ఉద్యోగులకు ఆహ్వానం

బెల్లంపల్లి, మార్చి 21 విజన్ ఆంధ్ర: ఈనెల 22వ తేదీన నిర్వహించనున్న గెట్ టు గెదర్ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తప్పనిసరిగా పాల్గొనాలని కార్యక్రమ నిర్వాహకులు రాసకట్ల బాలరాజు పిలుపునిచ్చారు.
బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి నెం.1, 1ఎ ఇంక్లైన్‌లో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులు, అలాగే రిటైర్డ్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ద్వారా అందరూ ఒకేచోట చేరి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.
అందువల్ల ఈ సదవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం 9490378641 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్న ముస్లిం సోదరులు

## -వేడుకలలో పాల్గొన్న చైర్మన్ తూనం.శ్రవణ్ కుమార్

తొర్రూర్ మార్చ్ 21 (విజన్ ఆంధ్ర) తొర్రూర్ మున్సిపల్ పరిధిలోగల ఈద్గా లో తొర్రూరు మండల ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. పవిత్ర దైవ గ్రంథం ఖురాను అవతరించినది "రమదాన్" మాసంలోనే …రమదాన్ పండుగ కు మరో పేరు "ఈద్ ఉల్ ఫిత్ర". ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన ప్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి. ' పండుగ ' అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే….. దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుంది. ' పండుగ ' మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే "రమదాన్" పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది.ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల "రమదాన్", దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే "రమదాన్" మాసం రంజాన్ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు చైర్మన్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు.

# ఏరియా ఆసుపత్రిలో దాహార్తి తీర్చని ప్లాంట్లు

మందమర్రి,మార్చి 21(విజన్ ఆంధ్ర) మందమర్రి మండల రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మినరల్ ప్లాంట్ నిరుపయోగంగా మారిందని రోగులు,కార్మికులు మండిపడుతున్నారు. ఎండలు మండుతున్నాయి, గొంతు తడుపుకుందామంటే సింగరేణి కార్మికుల కోసం లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లు నేడు తుప్పు పట్టి నిరుపయోగంగా మారాయి. ఆసుపత్రిలో నెలకొన్న దుస్థితిపై కార్మికులు,వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కొన్ని నెలల క్రితం ఎంతో ఆర్భాటంగా, లక్షల రూపాయల సింగరేణి నిధులతో ఈ తాగునీటి ప్లాంట్లను ఏర్పాటు చేశారు. కానీ, వేసవి సమీపిస్తున్న తరుణంలో ఇవి కేవలం అలంకారప్రాయంగానే మిగిలాయి.కార్మికులు చికిత్స కోసం వస్తే, కనీసం తాగడానికి నీరు లేక బయట కొనుక్కోవాల్సిన దుస్థితి నెలకొంది.ఉన్నతాధికారి డివైసిఎంఓ ఎందుకు మౌనం వహిస్తున్నారని కార్మిక లోకం ప్రశ్నిస్తోంది. సింగరేణి సంస్థకు నిధుల కొరత లేనప్పటికీ, క్షేత్రస్థాయిలో ఇలాంటి సమస్యలు తలెత్తడం అధికారుల నిర్లక్ష్యమేనని స్పష్టమవుతోంది. ఇటీవల ఆసుపత్రిలో జరిగిన కొన్ని అవాంఛనీయ సంఘటనలు కూడా అధికారుల వైఫల్యానికి అద్దం పడుతున్నాయని కార్మికులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.యజమాన్యం ఇప్పటికైనా స్పందించి వాటర్ ప్లాంట్లను పునరుద్ధరించాలని, ఆసుపత్రిలో పారదర్శకమైన సేవలు అందేలా చూడాలని కార్మికులు బాధను వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

## -- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 21, (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మూడు సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పటికీ ఎస్సీలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని అన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు లక్ష్మణ్, దామోదర రాజనర్సింహ వంటి దళిత వర్గానికి చెందిన నేతలు మంత్రివర్గంలో ఉన్నప్పటికీ, ఎస్సీల సంక్షేమానికి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు 18 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ ఇప్పటివరకు అమలు కాలేదని గుర్తుచేశారు. దళిత బంధు పథకాన్ని మార్పు చేసి అంబేద్కర్ అభయహస్తం పేరుతో 12 లక్షలు ఇస్తామని చెప్పినా, బడ్జెట్‌లో మాత్రం ఎలాంటి కేటాయింపులు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేస్తూ మాలల పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎంపీ, రాజ్యసభ, ఎమ్మెల్సీ వంటి పదవుల్లో మాదిగలకు ప్రాతినిధ్యం కల్పించలేదని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన నోటితో నవ్వి నొసలుతో ఎక్కిరించినట్లుగా ఉందని రాజయ్య ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ తాటికొండ మధు, బిఆర్ఎస్ నేతలు తాటికొండ సురేష్ కుమార్, ఆకారపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జీవనోపాదీ పెంపొందించడానికే ఉచిత కుట్టు మిషన్లు

## ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి



మల్హర్, మార్చి 21 విజన్ ఆంధ్ర : స్వర్గీయ శ్రీ దుద్దిల్ల శ్రీపాద రావు గఆశీస్సులతో ,తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు సౌజన్యంతో వైట్రిస్ ఫ్యామీ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అలీప్ సంస్థ వారి ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయగా శుక్రవారం మండల కేంద్రమైన తాడిచర్ల లో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని ట్రెడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. మహిళా సంక్షేమం కోసం గౌరవ మంత్రి వర్యులు ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. మహిళలు అందరూ ఇట్టి శిక్షణ కేంద్రాల్లో పాల్గొని ఇలాంటి గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, సర్పంచ్ బండి స్వామి ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, కొయ్యూరు సర్పంచ్ కొండా రాజమ్మ, తాడిచెర్ల వార్డు సభ్యులు, ఎంఎస్ఎంఈ కౌన్సిలర్ రజిత,అలీప్ డిఆర్డీఏ సెర్ఫ్ సంస్థ అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీలకు రంజాన్ శుభాకాంక్షలు

## - సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్



అందోల్ మార్చి 21 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా శనివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులకు సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ మాసం పవిత్రత, నియమ నిష్ఠలు, దాన ధర్మాల ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఉపవాస దీక్షల ద్వారా మనస్సును, ఆలోచనలను పవిత్రం చేసుకునే ఈ పవిత్ర మాసం ప్రతి ఒక్కరికి ఆత్మశుద్ధి, సహనం, సేవాభావం నేర్పుతుందని అన్నారు.సమాజంలో శాంతి, సౌహార్దం, సోదరభావం పెంపొందించే ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో, ఐక్యంగా జీవించడం మన సంస్కృతి గొప్పతనమని ఆయన పేర్కొన్నారు.రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదర సోదరీమణుల ప్రార్థనలు సమాజానికి శాంతి, శ్రేయస్సు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పవిత్ర మాసంలో అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం, దాన ధర్మాలు చేయడం ద్వారా మానవత్వం మరింత బలపడుతుందని తెలిపారు.
అంతేకాకుండా, రాష్ట్ర ప్రజలందరికీ రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పండుగ ప్రతి ఇంట ఆనందం, సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మజీద్ ఇమామ్ అలీమ్ , ఆరిఫ్, గౌస్ పాషా , అర్షద్ అయూబ్ , అజార్ , సిరాజ్ , ఖలీమ్ , యాదుల్ , రేవంత్ తదితరులు పాల్గొన్నారు

# ఈ సారి బడ్జెట్ లో కూడా తుమ్మిళ్ల కు మొండి చేయి

## జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి

అలంపూర్ మార్చి 21( విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రం లోని బిజెపి కార్యాలయంలో జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు ఎస్ రామచంద్ర రెడ్డి శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, శుక్రవారం రాష్ట్ర బడ్జెట్‌లో అలంపూర్ నియోజకవర్గం లో ఉన్న తుమ్మిళ్ల అనుసంధానం ఐన మల్లమ్మ కుంట రిజర్వాయర్ పేరు ప్రస్తావన లేదు, నిధులు లేవని ఇప్పటికి రైతులు గత 8 సంవత్సరాలనుండి కేవలం తుంగభద్ర నది లో నీరు ఉంటే నే లిఫ్ట్ ద్వారా వస్తున్నాయి అని, పంట చివరి దశ లో ఉన్నపుడు నది ఎండి పోయి పంటలకు నీరు రాక పలు మార్లు ఎండి పోవడం జరిగింది. దేశం లోనే కాదు ప్రపంచంలో లో ఎక్కడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లేకుండా లిఫ్ట్ లు లేవు అని వారు అన్నారు. అదేవిదంగా రాష్ట్ర లో జూరాల –పాకాల ప్రాజెక్టు లేనే లేదు కాని గత 12 సంవత్సరాలనుండి నిధులు ఇస్తున్నారు. ఆ డబ్బులు ఎక్కడకు పోతున్నాయి అని ప్రశ్నించి, వెంటనే తుమ్మిళ్ల ప్రాజెక్టు కు పూర్తిస్థాయి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఎస్ సి మోర్చా కార్యవర్గ సభ్యులు మాదన్న, నాయకులు లక్ష్మణ్ గౌడ్, నర్సింహా, రాజశేఖర్,భీమన్న, శ్రీకాంత్, వర్మ చారి తదితరులు షల్గొన్నారు.

# మా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ

## - కొత్తపల్లి గ్రామంలో సిమెంట్ బెంచీల వితరణ -మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు లచ్చులాగారి శ్రీనివాస్ గౌడ్



గంభీరావుపేట మార్చి 21 ( విజన్ ఆంధ్ర) : గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సిరిసిల్ల జిల్లా మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు లచ్చులాగారి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన పురస్కరించుకొని శనివారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాథ వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. మరియు కొత్తపెల్లి గ్రామంలోని వివిధ దేవాలయాల వద్ద మరియు బస్టాండ్ వద్ద ఎనిమిది సిమెంటు కుర్చీలను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు పెద్దూరి పర్షా గౌడ్ తో పాటు పలువురు గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

మందమర్రి,మార్చి 21(విజన్ ఆంధ్ర) లేబర్ కార్డు దారులకు మందమర్రి మండలం రామకృష్ణాపూర్ స్థానిక బి జోన్ వర్తక సంఘ వినాయక మండపంలో నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సిఎస్ సి జిల్లా కో ఆర్డినేటర్ రవితేజ,ల్యాబ్ టెక్నీషన్ అపర్ణ తెలిపారు. ఉచిత వైద్య శిబిరం లో సుమారు 50కి పైగా వైద్య పరీక్షలు నిర్వహించబడతాయని, కార్డుదారులు వైద్య పరీక్షలు చేసుకొని కార్డు అప్డేట్ చేయించుకోవాలని, లేని యెడల కార్డు పెండింగ్ లోకి వెళుతుందని తెలిపారు.

# చౌటకూర్‌లో ఇసుక అక్రమాలు...?

## -అధికారుల నిర్లక్ష్యమే ఎందుకు కారణం ..?

## -గాడిదల్లో పగలు, ట్రాక్టర్లతో రాత్రి తరలిపు ...?

చౌటకూర్ మార్చి 21( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండల కేంద్రంలో ఇసుక అక్రమాలు రోజు రోజుకు యాదేచ్ఛగా పెరిగిపోతున్నాయి . జోరుగా గాడిదలతో ఇసుక తీసుకువచ్చి గడ్డపై కుపలు కుప్పలుగా పోసి అక్కడినుండి వెంటనే అనుమానాలు రాకుండా రాత్రి సమయంలో తరలిస్తున్నారు. అయినా అధికారులు ఎలాంటి చర్యలు పట్టించుకోవడం లేదు కారణం వాల్లే పెరిగి పోతున్న ఇసుక దందా .

గుట్టు చప్పుడు లేకుండా గాడిదాలతో పగలంతా గాడిదలు ఇసుక తీసుకువచ్చి గడ్డ మీద పోస్తున్నారు. రాత్రి కాగానే ట్రాక్టర్లు పెట్టి తిప్పలతో తరలించి వెళ్తున్నారు. ఈ కార్యకలాపాలపై వెంటనే అధికారులు నిఘా పెట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఇలా వదిలేస్తే, మొత్తం గాడిదలు ఇసుతో పాటు మట్టి కూడా తరలించబడతారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని స్థానికులు కోరారు.



# హుస్నాబాద్‌లో పందుల స్వైర విహారం

## ఎలాగూ కోతుల కుక్కల నివారణ చర్యలు చేపట్టడం లేదు

## కనీసం రోగాల బారిన పడకుండా పందులనైన నివారించాలని పట్టణ ప్రజల వినతి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చి 21 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పురపాలక సంఘం పరిధిలో అన్ని వార్డుల్లో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ఒకవైపు 90 రోజుల పట్టణ ప్రణాళిక ప్రగతి, స్వచ్ఛత కార్యక్రమాలు పాలకవర్గం అధికారులు ప్రతిరోజు నిర్వహిస్తుంటే మరోవైపు పారిశుధ్యం పట్టించుకోవడం లేదని ప్రతి వార్డులో గల్లీలలో ఎక్కడ చెత్త అక్కడే ఉంటుందని మురికి కాలువలు సైతం తీయడం లేదని దీంతోచెత్త పెరుకపోయి దోమల బెడదతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామనిరోగాల బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఆరోపిస్తున్నారు.ఎలాగూ పారిశుద్ధ్యం పడకేసిందని కోతులు కుక్కలు పట్టణంలో ప్రజలపై దాడి చేస్తుంటే పట్టించుకునే నాథుడే లేదని పట్టణ ప్రజలు ఒకవైపు మొరపెట్టుకుంటుంటే మరో సమస్య పట్టణంలో పందులు అన్ని వార్డులు ఇండ్లలోకి వస్తూ రోడ్లపై స్వైర విహారం చేస్తున్నాయి. ఈ సందర్భంగా పట్టణంలో ఎక్కడో గల్లీలలో అనుకుంటే పొరపాటే ప్రధాన రహదారులలో పందులు స్వైర విహారం చేస్తూ జనాలను రోడ్లపై కూడా నడవనివ్వడం లేదు. మురికి కాలువలలో దొర్లుతూ ఇండ్లలోకి వస్తున్నాయని, కొంచెం ఆదమరిస్తే వెంటనే పందులు, కోతులు ఇండ్లలో దూరుతున్నాయని రోడ్లపై ప్రజలు నడుస్తుంటే ప్రజలపైకి వస్తున్నాయని ప్రజలను గాయపరుస్తున్నాయని వాపోతున్నారు. దీంతో వృద్ధులు వికలాంగులు చిన్న పిల్లలు ఎక్కడ దాడి చేస్తాయోనని ప్రజలు బయపడుతున్నారు. కోతులు, కుక్కలు నివారణ పాలకవర్గం అధికారులు ఎలాగు పట్టించుకోరు కనీసం పందులనైన నివారించాలని, ప్రతి వార్డులో ప్రజలు నివసించే గృహాల మధ్య 90 రోజుల పట్టణ ప్రణాళిక ప్రగతి కార్యక్రమాలు నిర్వహించాలని కోతులు, కుక్కలు, పందుల స్వైర విహారాన్ని నివారించాలని, ప్రజలు రోగాల బారిన పడకుండా స్వచ్ఛ హుస్నాబాద్ గా తీర్చిదిద్దాలని పాలకవర్గాన్ని అధికారులను అధికారులను కోరుతున్నారు.

# సీసీ రోడ్లకి భూమి పూజ చేసిన గట్టు మాజీ ఎంపీపీ జె.విజయ కుమార్

గద్వాల మార్చి 21 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చాగదోన గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 10.లక్షల సిసి రోడ్ పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం చాగదోన గ్రామంలో సర్పంచ్ జె.వీరేష్ స్వామితో కలిసి సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. భూమి పూజ చేసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.

మాజీ ఎంపీపీ మాట్లాడుతూ

ఇప్పటికే గట్టు మండలానికి ఉపాధి హామీ పథకం కింద కోటి రూపాయల సిసి రోడ్లు మంజూరు అయినాయని, వాటిని ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. ఈ సిసి రోడ్లు గ్రామాల్లో వేయడం వల్ల గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని, గ్రామాల్లో మంచి వాతావరణం పారిశుద్ధ్యంగా ఉంటాయని అన్నారు. ఈ గ్రామానికి భవిష్యత్తులో మరిన్ని సిసి రోడ్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అక్కడ ఉన్న గుత్తేదారును మంచి నాణ్యంతో కూడిన రోడ్డు వేయాలని ఆదేశించారు

ఈ కార్యక్రమంలో సర్పంచ్ జె వీరేష్ స్వామి, ఉప సర్పంచ్ రంగన్న, మాజీ సర్పంచ్ శంకరన్న, మాజీ ఎంపీటీసీ సునందు, వార్డు మెంబర్లు తిరుమల్ గౌడ్, ప్రవీణ్, సులేమాన్, నాయకులు శివప్ప, గూరన్న, మొండి భాస్కర్, అశోకు, రవి, తిమ్మప్ప, ఫకీర్ అన్న, అబ్రహం, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలవార్షిక దినోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి...

మల్హర్ మార్చి 21 విజన్ ఆంధ్ర: మలహర్ మండలం లోని వల్లంకుంట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో నిర్వహించిన వార్షిక దినోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వంత గ్రామమైన వల్లంకుంట పాఠశాల లో నిర్వహించిన ఇలాంటి గొప్ప కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం నాకు చలా ఆనందాన్ని కలిగించిందన్నరు.విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని ,సాంస్కృతిక కార్యక్రమాల్లో ,ఆటల్లో, అన్నీ రంగాల్లో రాణిస్తూ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు,గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చి జిల్లాలోనే వల్లంకుంట పాఠశాలను అత్యుత్తమమైన పాఠశాలగా గుర్తింపు తీసుకురావాలని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మ రజిత రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ స్వప్న నరేష్,కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ, మండల విద్యా శాఖ అధికారి లక్ష్మణ్ బాబు, ఐఖీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయిత రాజి రెడ్డి గ్రామ పాలకవర్గం సభ్యులు,గ్రామ వివిధ సంఘాల నాయకులు,పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు



## జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



గద్వాల మార్చి 21 (విజన్ ఆంధ్ర) : రంజాన్ పండుగను పురస్కరించుకొని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం పలువురు అధికారులు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, పలువురు జిల్లా అధికారులు, ఇతర మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

వెల్దండ మార్చి 21 (విజన్ ఆంధ్ర): పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదర సోదరీమణులకు గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ వారిని కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు దేవేందర్, శేఖర్, వెంకటేష్, క్రిస్టల్, నాయకులు కొయ్యల పుల్లయ్య, ముదిగొండ రమేష్, మారేపల్లి శ్రీను, మట్ట భారత్ గౌడ్, తదితరులు మైనార్టీ సోదరులు ఉన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు.. ప్రత్యేక పూజలు నిర్వహించిన ముస్లిం సోదరులు...

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చ్ 21) : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని కేశవపట్నం, మొలంగూర్ ,అంబాపూర్, ఇప్పల పల్లె ,తాడికల్, ఎరడపల్లి పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు ముస్లిం మత గురువుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రంజాన్ వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, హిందూ సోదరులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశం ను కలిసిన జనగాం రవీందర్ గౌడ్

చిట్యాల మార్చి 21(విజన్ ఆంధ్ర); నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను తెలంగాణ శాసనసభ విప్ గా నియమితులైన సందర్భంగా ఆయనను క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన తాళ్ల వెల్లంల మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్. ఎమ్మెల్యే వీరేశంకి శాసనసభ విప్ రావడం చాలా ఆనందదాయకం దీనివల్ల నకిరేకల్ నియోజకవర్గం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందే ఆకాశముందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జోగు సురేష్,ఉప సర్పంచ్ పామనగుల్ల సునీత బుచ్చి రాములు గౌడ్,పామనగుల్ల అంజయ్య గౌడ్,గోపగోని వెంకన్న గౌడ్,ఏరుకొండ నరసింహ,నక్క యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో మార్చి 31న వీర హనుమాన్ విజయ యాత్ర

గోదావరిఖని మార్చ్-21(విజన్ ఆంధ్ర) పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం నుండి ఈ నెల 31వ తేదీన సాయంత్రం 6 గంటలకు వీర హనుమాన్ విజయ యాత్ర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని ప్రతి వీధిలో ఈ యాత్రను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు జిల్లా కన్వీనర్ ముష్కే సంపత్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో ప్రతి ఒక్క హిందూ బంధువులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# శ్రీ శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర ఆలయాన్ని దర్శిచ్చుకున్న ఎంపీ డిస్లారి కంపెనీ యాజమాన్యం

### ఘనంగా చలువలతో సన్మానం గ్రామ సర్పంచ్ పార్కల రాంరెడ్డి ఆలయ కమిటీ సభ్యులు.

చౌటకూర్ మార్చి 21 ( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండల కేంద్రంలో ఉగాది పర్వదినం సందర్భంగా మూడు రోజుల పాటు జరుగుతున్న జాతర మహోత్సవంలో ఎంపీ డిస్లారి కంపెనీ యాజమాన్యం డీజీఎం, హెచ్ఆర్ నరేష్ శ్రీ శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర ఆలయానికి వచ్చి దర్శనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్ పార్కల రాంరెడ్డి కలిసి కంపెనీ యాజమాన్యానికి శాలువా లతో సన్మానం చేశారు. కార్యక్రమం లో భాగంగా గతంలో సర్పంచులకన్నా నూతన సర్పంచ్ ఆలయ అబివురుద్దికి గతంలో కంటే ఎక్కువ నూతన సర్పంచ్ అబివురుద్ది చేస్తునందుకు గ్రామం లో వున్నా ప్రజలు సంతోషం గా వున్నారు. నన్ను ఎన్నుకున్న ప్రజలు భగవంతుడు న తరుపున ఉన్నత వరకు ఇలాగే కార్యక్రమలు చేస్తనని ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటానని భగవంతుని ఆశీచులు ఇలాగే చల్లగా అందరికి వుంటాయని ఈ సందర్బంగా తెలియచిశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్కల రాంరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్కల రమేష్, మాజీ ఉప సర్పంచ్ రామా గౌడ్, మల్లికార్జున్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్, కోమటి కృష్ణ, గంగారం, గ్రామ వార్డు మెంబర్లు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శ

మర్కుక్, మార్చి 21 ( విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలపరిధిలోని చేబర్తి గ్రామనికి చెందిన ఇటిక్యాల పోషమ్మ (70 ) అనారోగ్యంతో శనివారం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మర్కుక్ మాజి జెడ్పిటిసి ఎంబరి రామచంద్రం, వైస్ ఎంపిపి బాల్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి తో పాటు ఉపసర్పంచ్ బొగ్గూట శ్రీకాంత్, మాజి సర్పంచ్ అశోక్, మాజి ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, శ్యాంసుందర్, జయరాం, తదితరులు ఉన్నారు.

# హుస్నాబాద్ లో ఘనంగా రంజాన్ వేడుకలు

### ముస్లింల అభివృద్ధికి సంక్షమానికి ప్రత్యేక స్కీములు తీసుకువస్తాం మంత్రి పొన్నం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 21 : సిద్దిపేట జిల్లా నియోజకవర్గ కేంద్రమైన హుస్నాబాద్ పట్టణంలో ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగను ముస్లిం కుటుంబాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక ఈద్గాలో ముస్లిం సోదరులు ఆలంగిర్ మజీద్ ఇమామ్ అబ్దుల్ బారి ఆధ్వర్యంలో రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక నమాజు చదివారు. ఈ సందర్భంగా అల్లా యొక్క సందేశాన్ని రంజాన్, ఖురాన్ సందేశాన్ని వివరించారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో టేంట్లు మంచినీటి వసతి కల్పించారు. మరియు కబ్రాస్థాన్ ని శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఎండి అయుబ్,ఎండి హసన్, ఎండి అన్వర్, ఎండి ఫషి ముస్లింలు తదితరులు పాలకవర్గానికి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మరవీందర్ మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న కౌన్సిలర్లు రవీందర్ బొల్లి శ్రీనివాస్ పూదరి వరప్రసాద్ కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి వెంకటరమణ హక్కు శ్రీనివాస్ తదితరులు ముస్లింలకు శుభాకాంక్షలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గ ముస్లిం సోదరులకు రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నెల రోజులు ఉపవాసాలు ఉండి నెలవంకను చూసి రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు అల్లా దయతో సుఖసంతోషాలతో ఉండాలని సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ముస్లింల కొరకు ప్రత్యేకంగా స్కింలు తీసుకొచ్చి వారి అభివృద్ధికి, సంక్షమానికి, ఆర్థికంగా ఎదగడానికి పాటుపడతామని అన్నారు.

# దోసపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి దాతల అండ

పెన్‌పహాడ్, మార్చి 21( విజన్ ఆంధ్ర) : సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల పరిధిలోని దోసపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులతో పాటు గ్రామ దాతలు విశేష కృషి చేస్తున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిండగ నరసయ్య, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు మామిడి వెంకన్న పేర్కొన్నారు. శనివారం దోసపాడు గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి, సూర్యాపేట హెడ్ కానిస్టేబుల్ కరణం నాగేష్ వర్మ - రామాంజనమ్మ దంపతులు తమ స్వగృహంలో పాఠశాల ప్రగతి కోసం రూ. 6,000 నగదును అందజేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దాలనే సంకల్పంతో గత మూడు నెలల క్రితం కూడా వీరు రూ. 15,000 వెచ్చించి పాఠశాల గోడలపై సైన్స్, సోషల్ చిత్రాలను వేయించారు. మొత్తంగా రూ. 21,000 విరాళం అందజేయడం శుభసూచికమని, విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగడానికి ఇటువంటి దాతల సహకారం ఎంతో అవసరమని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం కరణం



నాగేష్ వర్మ దంపతులను పాఠశాల సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామంలోని ఉద్యోగులు, యువత కూడా పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరణం నీరజ్ వర్మ, కందుల నిఖిత వర్మ, నవీన్, ఉపాధ్యాయులు కె. కళ్యాణి, విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశం కు శుభాకాంక్షలు తెలిపిన:కంభంపాటి సతీష్

చిట్యాల మార్చ్ 21(విజన్ ఆంధ్ర); తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రభుత్వ విప్‌గా నియమితులైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను శనివారం తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యుడు,చిట్యాల శ్రీ భవాని సహకార సంఘం ఉపాధ్యక్షుడు కంభంపాటి సతీష్, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి,శాలువాతో సత్కరించీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరము మాట్లాడుతూ ఎమ్మెల్యే వేముల వీరేశం కు ప్రభుత్వ విప్ పదవి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న ఆశ భావం వ్యక్తం చేశారు.

## గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి వస్త్రాలు నగదు అందించిన ఖాజా మైనుద్దీన్...



విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చ్ 21) : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కేశవపట్నం జామా మజీద్ అధ్యక్షులు ఖాజా మైనోద్దీన్ గ్రామపంచాయతీ సిబ్బందికి వస్త్రాలు, నగదు అందజేశారు. ఈ సందర్భంగా జామా మజీద్ గ్రామ శాఖ అధ్యక్షులు ఖాజా మైనోద్దీన్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో గల గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని తన వంతు సహాయముగా మహిళలకు వస్త్రాలు, పురుషులకు నగదును అందజేసినట్లు ఖాజా మైనుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు ఖాజా మైనోద్దీన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపీ మాజీ మంత్రి ఈటల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మొలంగూర్ సర్పంచ్ రాజు...



విజన్ ఆంధ్ర (శంకర పట్నం మార్చ్ 21) : మల్కాజ్గిరి ఎంపీ తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా మొలంగూర్ గ్రామ సర్పంచ్ పూదరి రాజు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడారు. తెలంగాణ ముద్దుబిడ్డ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడి రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన ఉమ్మడి కరీంనగర్, కమలాపూర్ ముద్దుబిడ్డ, ముదిరాజుల ఆశ జ్యోతి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ మాజీ మంత్రి ఈటెల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ పట్టణంలో ఎంపీ రాజేందర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు రాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు దొంగల రాములు, పోలవేణి బిక్షపతి, ముదిరాజు యూత్ నాయకులు గుల్ల రాజు తదితరులు ఉన్నారు.

## రైతు మహోత్సవం -ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శనకు తరలి వెళ్లిన రైతులు



గంభీరావుపేట మార్చి 21 (విజన్ ఆంధ్ర) సిద్దిపేట జిల్లా నంగానూరు మండలం నర్మెట గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సందర్శ న లో భాగంగా గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులు శనివారం రోజున సిద్దిపేట లోని నర్మేట ఆయిల్ ఫ్యాక్టరీ ను సందర్శించారు. అక్కడ 150 ప్రదర్శన స్టాళ్లను రైతులు సందర్శించడం జరిగింది .తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఆయిల్ ఫాం ఫ్యాక్టరీను మార్చి 22 నా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నందున ముందుగానే రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రైతే రాజుగా మారాలని ఆలోచనతోటి పూర్తిస్థాయిలో ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం పూర్తిగా మద్దతుగా ఉన్నందున వారికి రైతులు ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి గొప్ప కార్యక్రమంలో పాల్గొన్నందుకు గంభీరావుపేట రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గేరుగంటి రాజనర్సు , కోటగారి లింగం, మలోతు పశీతుల్య నాయక్ , అక్కపల్లి బాలయ్య, అజ్మీరా భాస్కర్ నాయక్,ఏవో ప్రవీణ్ నాయక్ లు మరియు తది తరులు పాల్గొనారు.

## ప్రజలకు అక్కరకు రాని బడ్జెట్

### - చర్ల మండల బి ఆర్ ఎస్ పార్టీ కన్వీనర్: దొడ్డి తాతారావు



చర్ల మార్చి 21 (విజన్ ఆంధ్ర): ప్రజలను మోసం చేసే బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వార్షికోత్స బడ్జెట్ ప్రజలను మోసం పూరిత బడ్జెట్ అని పేదలకు ఉపయోగపడని వాస్తవికత లేని బడ్జెట్ అని చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు విమర్శించారు, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 3 సంవత్సరాలలో కూడా అమలు చేయలేక పోతుంది అని, 420 హామీలు 6 గ్యారంటీలతో ప్రజలను ఉద్యోగులను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఓడ ఎక్కే దాక ఓడ మల్లయ్య ఓడ ఎక్కిన తర్వాత బోడి మల్లయ్య అన్నట్లు ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ,ప్రతీ ఏటా రైతు భరోసా రైతులకు కౌలు రైతులకు ఎకరాకు 15 వేలు వ్యవసాయ కూలీలకు 12 వేలు ,దళిత బంధు లేదు బిసి బంధు లేదు విద్యార్థులకు 5 లక్షల విద్యా బరోసా కార్డు ప్రతీ మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఆసరా పెన్షన్లు 4 వేలు వికలాంగులకు 6,000 కుటుంబలో ప్రతీ మహిళకు 2500 రూ కళ్యాణ్ లక్ష్మి లో మహిళలకు తులం బంగారం ,500 లకే గ్యాస్ సిలిండర్ రెండు లక్షల ఉద్యోగాలు ,నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి ,కెటిఆర్ కిట్టు ద్వారా మహిళలకు అమ్మాయి పుడితే 13 వేలు అబ్బాయి పుడితే 12 వేలు లేవు రైతు బీమా లేదు 100 కోట్లతో జర్నలిస్టులకు సంక్షేమ నిధి ఆటోడ్రైవలకు 12 వేలు లేవు అంగన్వాడీ టీచర్లకు 26 వేలు వేతనం ఉద్యోగులకు 6 నెలలో పీ ఆర్ సి,డిఏ లు లేవు బడ్జెట్లో కొత్తగా భీమా పథకాలు పెడుతునారు అవి సంవత్సరాని ఒక సారి కడితే చాలు కట్టక పోయిన అడిగే వారు ఉండరు ప్రజా పథకాలు అమలు చేస్తే ప్రతీ నెల ప్రజలకు బ్యాంక్ లో వేయవలసిఉంటుంది అని ఈ మూడు సంవత్సరాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రజలకు ఉపయోగం లేదు, ఇప్పటి వరకు రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు లేవు అసెంబ్లీ లో కెటిఆర్ అన్నట్లు ఎగ్గోట్టడం పడగొట్టడం మాత్రంమే జరుగంది పథకాలు ఎగొట్టడం బీద ప్రజల ఇళ్లు పడగొట్టడం జరుగుతుంది అని, రోడ్డులు వేయడం గాని ప్రాజెక్ట్ లు కట్టడం గాని ప్రజా సంక్షేమం కార్యక్రమాలు చేయడం లేదు ,రాష్ట్రంలో సామాన్య ప్రజలకు గాని ఉద్యోగులకు కానీ ఏ వర్గానికి న్యాయం జరగటం లేదు అని కెసిఆర్ ని తిట్టుకుంటు కాలక్షేపం చేస్తుంది ప్రజలు గమనిస్తున్నారు అని ప్రజలకు అక్కరకు రాని బడ్జెట్ అని ఎద్దేవా చేశారు ,2029 ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు ద్వారా ప్రజలే బుద్ధి చెప్పుతారని అన్నారు.

## సాహిత్యంతో సామాజిక చైతన్యం



తొర్రూరు, మార్చి 21: ఆరోగ్యకరమైన, సద్విమర్శతో కూడిన సాహిత్యంతో సమాజంలోవేళ్ళూనుకుపోయిన రకరకాల రుగ్మతలను రూపుమాపవచ్చని, సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఎన్నో రకాల సమస్యలకు పరిష్కారం చూపవచ్చని, సమాజాన్ని చైతన్యపరచడానికిసాహిత్యం ఎంతో దోహదం చేస్తుందని సామాజికవేత్త, సాహితీవేత్త దొనికెన కుమారస్వామి అన్నారు. మార్చి 21, ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో దొనికెన మాట్లాడుతూ పాటలు, పద్యాలు, కవితలు, వ్యాసాలు, తదితర రచనలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయని, అందుచేత సమాజంలోని వివిధ వర్గాలను,వారిమనోభావాలను, వారి స్పందనలను దృష్టిలో పెట్టుకొని, రచయితలు, కవులు, సాహిత్యకారులు రచనలు చేయాలని, తమ సాహిత్యం ద్వారా సమాజం పెడ దోవ పట్టకుండా చూడాలని సాహిత్య కారులకు దొనికెన సూచించారు. పిల్లలను, స్త్రీలను దృష్టిలో పెట్టుకొని అశ్లీలత, డబుల్ మీనింగ్, బూతులు, సంబంధిత చెడు పదాలను, శబ్దాలనుమాటలను,వాఖ్యాలనుఉపయోగించకుండా రచయితలు జాగ్రత్తలు తీసుకోవాలని దొనికెన సూచించారు. చరిత్రలో సాహిత్యంతో ప్రభావితమై ఎన్నో పోరాటాలు విజయవంతం అయ్యాయని, తమ హక్కులను సాధించుకోవడం కోసం ఉద్యమకారులు సాహిత్యాన్ని ఆశ్రయించిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయని ఆయన తెలిపారు. సంగీతం, సాహిత్యం వలన కొన్ని రకాల వ్యాధులను కూడా నయం చేయవచ్చని కొన్ని అధ్యయనాల ద్వారా తేలిందని ఆయన అన్నారు.

## మదీనా మసీదు వారు ఈదిగాలో ఈదుల్ ఫితర్ నమాజ్

బూర్గంపహాడ్ మండలం ప్రతినిధి మార్చి 21( విజన్ ఆంధ్ర ) : భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక రాజీవ్ నగర్ కాలనీలో మదీనా మసీదు ఏర్పాటు చేసిన ఈద్గాలో నెల రోజులు కటోర ఉపవాస దీక్ష చేసి మనం సంపాదించిన దాంట్లో నుంచి పేదలకి జకాద్ రూపంలో పేదవారికి పంచడం జరుగుతుంది అలాగే మన పేరు మీద ఫిత్రా కూడా తీసి పేదరిక పంచుతారు ఈరోజు మదీనా మసీదు వారు ఈదిగాలో ఈదుల్ ఫితర్ నమాజ్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామంలో పెద్దలు చిన్నలు అందరు కలిసి రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ చదువుకున్నారు ఈ కార్యక్రమంలో మసీద్ మదీనా కమిటీ వారు గురువుగారు నయీమ్ సాబ్ సదర్ రహ్మద్ పాషా ఖలీల్ అసాద్ జలీల్ సాయిబల్లి ముజాఫర్ యాకూబ్ పాషా తదితరులు ఉన్నారు.

# కల్లుర్కి లో శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం..



బోధన్,మార్చి 21(విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ శనగ కొనుగోలు కేంద్రాన్ని మార్క్ ఫెడ్,నా ఫెడ్ నేతృత్వంలో కల్లుర్కి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం శనగ కొనుగోలు కేంద్రాన్ని పిసిసి డెలిగేట్ గంగా శంకర్,బోధన్ ఏఎంసీ చైర్మన్ చీల శంకర్,వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి,సొసైటీ అధికారులు ప్రారంభించారు. ఎకరానికి 8 క్వింటాళ్ల శనగ పంటను, క్వింటాకు 5875 రూపాయలు మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నట్లు సొసైటి సీఈఓ శ్రీనివాస చారి వెల్లడించారు. సిబ్బందికి సహకరిస్తూ సమన్వయంతో రైతులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా శనగ పంటను విక్రయించాలని పిసిసి డెలిగేట్ గంగా శంకర్ సూచించారు. ఎకరానికి 8 క్వింటాళ్ల పంట కొనుగోలు నిబంధనలు సడలించి రైతు పండించిన మొత్తం పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు నాయకులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రకాష్ పటేల్, గణపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరమార్శ



మర్కుక్, మార్చి 21 ( విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలపరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఇటిక్యాల (టప్పు) రాజు మాతృమూర్తి ఇటిక్యాల పోషమ్మ (70 ) శనివారం ఉదయం అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మర్కుక్ మాజీ జెడ్పిటిసి ఎంబరి రామచంద్రం, వైస్ ఎంపిపి బాల్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి తో పాటు ఉపసర్పంచ్ బొగ్గుల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, శ్యాంసుందర్, జయరాం, తదితరులు ఉన్నారు.

## భారత రాజ్యాంగ స్థూప నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి



చారకొండ,మార్చి 21(విజన్ ఆంధ్ర )మండల కేంద్రంలో భారత రాజ్యాంగ స్థూప నిర్మాణానికి స్థలం కేటాయించాలని బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ నాయకులు శుక్రవారం సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్కు వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన సర్పంచ్,స్థూప నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల జేఏసీ నాయకులు మల్లేష్ మహారాజ్, వెంకటయ్య గౌడ్, మల్లికార్జున్,అయోధ్య,కొండల్,శంకర్ , మల్లేష్,శ్రీశైలం, బద్రినాథ్,శ్రీను యువ నాయకులు పాల్గొన్నారు.

# ముందుండి సమస్యలను పరిష్కరిస్తా...

### - మూడవ డివిజన్ కార్పొరేటర్ పత్తి ప్రకృతి వెంకటేష్

నస్పూర్, మార్చి 21 (విజన్ ఆంధ్ర) : మంచిర్యాల్ మున్సిపల్ కార్పొరేషన్ మూడో డివిజన్ లో కార్పొరేటర్ పత్తి ప్రకృతి వెంకటేష్ తన సొంత ఖర్చుతో ప్రజలకు అవసరమైన అనేక సేవలు అందిస్తూ, కృష్ణ కాలనీలో శుక్రవారం కృష్ణా కాలనీ బస్టాండ్, ఆటో స్టాండ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, శాంతి స్టేడియం దగ్గరి పోచమ్మ గుడి, డౌన్ పోచమ్మ గుడి, డౌన్ ఆటో స్టాండ్ వద్ద ప్రజలు కూర్చుండడానికి సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది. యువతకు ఆటల్లో నైపుణ్యం పొందడానికి సెటిల్ కోర్ట్ ఏర్పాటుచేసి, చదువుతోపాటు ఆటలలో కూడా రాణించాలని శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకొని రాష్ట్రస్థాయి, నేషనల్ స్థాయిలో పథకాలు తీసుకురావాలని కోరారు. మూడో డివిజన్ కార్పొరేటర్ గా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ డివిజన్ లోని ఆలయాలను అభివృద్ధి చేస్తూ... ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తి భావాలను నింపుతూ మూడవ డివిజన్ లోని కాలనీల సమస్యలను తమ దృష్టికి



తీసుకువస్తే ముందుండి ప్రజా ప్రతినిధులతో, అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానని పత్తి ప్రకృతి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున హాజరై పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.మసీదులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సర్వపాషా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని మైనార్టీ సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మైనార్టీ వర్గాలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉన్నదని, "ఎవరెంతో వారికంతా" అనే నినాదంతో సమాజంలోని ప్రతి వర్గానికి సమాన న్యాయం జరగాలని పేర్కొన్నారు. మైనార్టీల అభివృద్ధి, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేంద్ర రావు, పట్టణ అధ్యక్షుడు ఏదండి



నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి, అగుల్ల రాజేష్, దిటి నరసింహులు, మట్ట రమణారెడ్డి, చెవుల మల్లేష్, కోడె శ్రీనివాస్, చిన్న అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.విభిన్న పార్టీల నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు ఐక్యతను చాటుతూ రంజాన్ పండుగను సోదరభావంతో జరుపుకోవడం విశేషంగా నిలిచింది.

## ఎమ్మెల్యే వేముల వీరేశం ను కలిసిన చిట్యాల మండల సర్పంచుల ఫోరం

చిట్యాల మార్చి 21(విజన్ ఆంధ్ర); నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శాసనసభ ప్రభుత్వ విప్ గా నియమితులైన సందర్భంగా చిట్యాల మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం ఆధ్వర్యంలో మండలం లోని వివిధ గ్రామాల సర్పంచులు ఆయనను కలిసి శాలువాతో సత్కరించి గ్రామ పంచాయతీల అభివృద్ధిపై చర్చించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే వేములకు శాసనసభ విప్ పదవి రావడం నియోజకవర్గానికి శుభసూచకం అన్ని రంగాలలో నియోజకవర్గము అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేరడ,చిన్నకాపర్తి,సుంకనపల్లి బొంగోనీచెరువు,వనిపాకల, ఎలికట్టే,ఉరుమడ్ల,వట్టిమర్తి, తాళ్ల వెల్లంల గ్రామాల సర్పంచులు మిర్యాల వెంకటేష్,ఆవుల సుందర్ యాదవ్,ఆవుల సునీత యాదయ్య,కట్ట ఆశయ,కొన్రెడ్డి మహిపాల్ రెడ్డి,జోగు



సురేష్,సాగర్ల యాదమ్మ యాదయ్య,సాగర్ల భాను శ్రీ భిక్షమయ్య,మేడి శ్రీలత శ్రీను, జోగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకాన్ని అమలుచేయడానికిగానూ రాష్ట్రబడ్జెట్లో నిధులు కేటాయించిన సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ 475 అసోసియేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘ జిల్లాశాఖ అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించడంవల్ల విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యాలు మెరుగుపడి ఉత్తమఫలితాలు సాధించడం వీలవుతుందని, ప్రవేశాలతోపాటు హాజరుశాతం పెరుగుతుందని అన్నారు. చుట్టుపక్కల గ్రామాలనుండి పట్టణాలకు వెళ్లి చదువుకుంటున్న విద్యార్థులకు ఈ పథకం



వరంలాంటిదని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.గోపాల్, గ్రామసర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, సంఘ కోశాధికారి చెలిమల జైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు బి.భాస్కర్, ఎం.సుమన్ , డి. శ్రీకాంత్, వై. శ్రీనివాస్, విక్రమ్ , విద్యార్థులు పాల్గొన్నారు.



## భామిని తండాలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

తానూర్, మార్చి 21(విజన్ ఆంధ్ర): మండలంలోని భామిని తండాలో జాదవ్ ప్రియాంక బాయి గులాబ్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి ప్రారంభించారు. రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో 2800 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని, అదనంగా మరో 4 వేల ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆనంద్ రావు పాటిల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులు విద్యావ్యవస్థకు సరిపోవు

## : సబ్బని రాజేంద్రప్రసాద్

బెల్లంపల్లి మార్చి 21 విజన్ ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధులు సరిపోవని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐడీఎస్ఓ) రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ విమర్శించారు

శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, మొత్తం రూ.3,24,234 కోట్ల బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం రూ.26,674 కోట్లు మాత్రమే కేటాయించడం నిరాశాజనకమన్నారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి విద్యారంగానికి కేటాయించిన నిధులు కేవలం 8.22 శాతం మాత్రమేనని, గత సంవత్సరం 7.6 శాతం కేటాయింపులతో పోలిస్తే పెరుగుదల చాలా తక్కువగా ఉందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అలాగే, ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ 18 శాతం నిధులు కేటాయించాలని సూచించినప్పటికీ, ఆ సిఫార్సులను అమలు చేయలేదని విమర్శించారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో అధిక భాగం జీతాలకే వెళ్తుండగా, విద్యాసంస్థల అభివృద్ధి, మౌలిక సదుపాయాల పెంపు ఎలా సాధ్యమవుతుందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.



విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉండడం, నర్థిక కెట్లు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రాథమిక పాఠశాలల నుండి విశ్వవిద్యాలయాల వరకు మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో విద్యారంగానికి నామమాత్ర కేటాయింపులు చేయడం విద్యావ్యవస్థను బలహీనపరిచే చర్యగా అభివర్ణించారు. అభివృద్ధి మాటల్లో మాత్రమే ఉందని, ఆచరణలో విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని సబ్బని రాజేంద్రప్రసాద్ ఆరోపించారు.

## తెలకపల్లిలో ఘనంగా రంజాన్ పండుగ

తెలకపల్లి , మార్చి 21 (విజన్ ఆంధ్ర)మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాల్లో శనివారం రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దలు రంజాన్ పర్వదిన ప్రత్యేకతను వివరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ అంటూ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



## ఝరి నాగ్ భీడ్ మెస్రం వంశీయుల పెర్సపెన్ ఆలయ నిర్మాణ పనులు వేగవంతం

గాదిగూడ,మార్చి 21(విజన్ ఆంధ్ర)మండల కేంద్రంలోని ఝరి గ్రామంలో నాగ్ భీడ్ మెస్రం వంశీయుల ఆలయ నిర్మాణ పనులు పూర్తికావచ్చాయి.త్వరలో ప్రారంభానికి ముస్తాబుచేస్తున్నారు.ఆలయ ప్రధాన అర్చకుడు నాగోరావ్ కాట్లేర్,మెస్రం సోము ఆధ్వర్యంలో పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.ఝరి నాగ్ భీడ్ మెస్రం వంశీయులందరి సహకారంతో పెర్సపెన్ గుడి నిర్మిస్తున్నారు.ఈ నెలాఖరారు వరకు గుడి నిర్మాణ పనులు పూర్తి చేసి వచ్చే ఏప్రిల్ నెలలో 10 తారీకు న ప్రారంభానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.



## 'మత సామరస్యానికి ప్రతీక రంజాన్'

అందోల్ మార్చి 21(విజన్ ఆంధ్ర ప్రతినిధి) మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ అని ముస్లిం మైనార్టీ సోదరులు అన్నారు.శనివారం మెదక్ జిల్లా అల్లాదుర్గంలో గల ఈద్గా వద్ద జరిపిన ప్రత్యేక ప్రార్థనలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లింలు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలు ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఘనంగా రంజాన్ పండుగ నిర్వహించుకున్న ముస్లిం మైనార్టీ సోదరులు వేడుకలు ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.అనంతరం ఒకరికి ఒకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈద్గా వద్ద ఎలాంటి



అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించిన తమ సిబ్బందితో స్థానిక ఎస్సై శంకర్ నిర్వహించారు.అనంతరం ఎస్సై కి ముస్లిం మైనార్టీ సోదరులు శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు అంగరంగ వైభవంగా శ్రీ వాసవీ మహాశక్తి మహోత్సవం

### హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహణ

### ప్రపంచ రికార్డు సృష్టించనున్న ఘట్టం .

### స్వచ్ఛందంగా తరలి వస్తున్న ఆర్యవైశ్యులు .

### విజయవంతం చేయాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త.

తొర్రూరు మార్చ్ 21(విజన్ ఆంధ్ర) : హైదరాబాద్ ఎల్ బీ స్టేడియం మరో అద్భుత చారిత్రక ఘట్టానికి వేదిక కాబోతోంది అని నేడు 22న ఆదివారం ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ ట్రస్టు సౌజన్యంతో తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ఆధ్వర్యంలో శ్రీ వాసవీ మహాశక్తి మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. దాదాపు 30 వేల మంది వైశ్యులు ప్రముఖ కవి చింతల శ్రీనివాస్ రచించిన 102చరణాలతో కూడిన వాన వీపారాయణాన్ని సామూహికంగా ఆలపించనున్నారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇన్ని వేల మంది ఒకే స్వరంతో పారాయణం చేయడం ప్రపంచరికార్డు కానుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ఘనతను రికార్డు చేయడానికి గిన్నీస్ ప్రతినిధులు వస్తున్నారని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక , సేవా కార్యక్రమాల్లో ముందుండే ఆర్యవైశ్యులందరినీ ఒక్కతాటిపైకి తేవడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత గుప్త వెల్లడించారు. పెద్ద సంఖ్యలో పాల్గొని దీనిని విజయవంతం



చేయాలని ఆమె కోరారు. శనివారం మధ్యాహ్నం ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత గుప్త నేతృత్వంలో జరగనున్న ఈ ధార్మిక, సామాజిక కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలుముఖ్యఅతిథులుగాహాజరవుతున్నారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇందులో పాల్గొంటున్నారు. ఏఐసీసీ సెక్రెటరీ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మాజీఎంపీటీజీవెంకటేశ్,ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రిటీజీ భరత్ గౌరవ అధికారులు జయేశ్ రంజన్, సి.హెచ్.ప్రియాంక, వేముల శ్రీనివాస్, ఆర్ వీ కర్ణన్లుప్రత్యేకఅతిథులుగాహాజరవుతున్నారు. 16మందిపీఠాధిపతులుఈకార్యక్రమంలోభక్తులనుద్దేశించి మాట్లాడనున్నారు. అనేక సంఘాల భాగస్వామ్యం రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ, వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్), ఫెడరేషన్ ఆవోపాస్ ఆఫ్ ఇండియా, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ లాంటి అనేక వైశ్య సంఘాలు, సేవా సంస్థలు, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీలు శ్రీ వాసవీ మహాశక్తి మహోత్సవంలోపాలుపంచుకుంటున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటకల నుంచి ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున ఈ మహోత్సవానికి స్వచ్ఛందంగా వస్తున్నారని ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ గౌరవాధ్యక్షులు బెల్లి శ్రీధర్ తెలిపారు. ఈమహోత్సవానికి అందరికీ ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామన్నారు. అయితే హాజరు కాదలచిన వారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే వేలాది మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వెల్లడించారు. వారి కోసం అన్ని ఏర్పాట్లు చేశామని వారు తెలిపారు. గాయని కల్పన ప్రత్యక్షంగా వాసవీ పారాయణాన్నిఆలపించనున్నారని రంజని సిస్టర్స్ భజన్ జామింగ్ తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలనుఈవేదికపైప్రదర్శించనున్నారన్నారు.

# పింఛన్ల పెంపు ఊసేలేని బడ్జెట్



**-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి.**

అనంతగిరి, మార్చి 21 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఆర్భాటంగా ప్రవేశపెట్టిన రూ. 3,24,234 కోట్ల బడ్జెట్‌పై సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ఉపాధి పనుల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం వాటా 40 శాతం నిధులు కేటాయించకపోవడం, పింఛన్ల పెంపు గురించి ఒక్క మాట కూడా ప్రస్తావించకపోవడం గ్రామీణ వ్యవసాయ కార్మికులను మోసం చేయడమేనన్నారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం, కొత్తగా ఇవ్వనున్న ఇందిరమ్మ ఇళ్ల కోసం ఈ బడ్జెట్‌లో ఒక్క పైసా కూడా కేటాయించలేదని విమర్శించారు. 6 గ్యారంటీల అమలుకు నిధులు కేటాయిస్తారనే ఆశించినా నిరాశే మిగిలిందన్నారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ. 12,000 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చి కేవలం రూ. 6,000 కోట్లే కేటాయించడం సరిపోదన్నారు. కౌలు రైతులకు రూ. 15,000, ప్రతి మహిళకు రూ. 25,000 ఆర్థిక సహాయం, తులం బంగారం వంటి హామీలపై ఆర్థిక శాఖ మంత్రి ఎలాంటి ప్రస్తావన చేయలేదని అన్నారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం 15 లక్షల కొత్త కార్డులు ఇచ్చామని చెప్పినా, పాత కార్డుల్లో పేర్లు పెంచినప్పటికీ అదనపు నిధులు కేటాయించలేదని విమర్శించారు. భూ నిర్వాసితుల పునరావాస ప్యాకేజీపై కూడా స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ బడ్జెట్ పూర్తిగా గ్రామీణ పేదలను విస్మరించినదేనని పేర్కొంటూ, వెంటనే రైతుబంధు విడుదల చేసి రైతులకు పెట్టుబడి సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు.

# బునియాది గాని చెరువు ఈ ప్రాంత రైతులకు వరం



**-- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి**

యాదాద్రి మార్చి 21 వలిగొండ ( విజన్ ఆంధ్ర) ఎండిపోతున్న పంటలను కాపాడడానికి భువనగిరి నియోజకవర్గంలో కాళేశ్వరం నుండి బస్వాపురం రిజర్వాయర్ ద్వారా గోదావరి నీళ్లతో చెరువు నిండిన సందర్భంగా శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి ఈ ప్రాంత రైతులతో కలిసి వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ ప్రాజెక్టును పట్టుదలగా ముందుకు తీసుకెళ్లి రూ 240 కోట్ల నిధులను మంజూరు చేయించారని అన్నారు ప్రాణహిత చేవెళ్ల కాలువ పనులను పూర్తి చేసి హైదరాబాద్ - వరంగల్ హైవే వద్ద కల్వర్టు నిర్మాణం పూర్తి చేసి ఈ కాలువ ద్వారా బునియాది గాని చెరువును నింపడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరిగుట్ట డైరెక్టర్లు ఈతాప రాములు కందుల శ్రీను నాయకులు జంగం శంకర్ సిరికొండ జహంగీర్ స్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు

# పేదలకు సహాయం చేయడమే రంజాన్ పరమావధి!



బద్వేలు, మార్చి 21 (విజన్ ఆంధ్ర) ప్రతి ఒక్కరూ తమకు ఉన్నంతలో పేదసాదలకు సహాయం చేయటం ఈద్-ఉల్-ఫితర్ ప్రధాన ఉద్దేశమని ముస్లిం మత పెద్ద (గురువు) మౌల్వి అన్నారు.
నేడు రంజాన్ పర్వదినం సందర్భంగా స్థానిక సిద్ధవటం రోడ్డు లోని ఈద్గా వద్ద వందలాదిమంది ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా పేదరికమే ప్రామాణికంగా తమ వంతు సహాయం అందించేందుకు ముస్లిం సోదరులు కట్టుబడి ఉండాలని బోధించారు. మాస్ కమిటీ ఆధ్వర్యంలో సంబంధిత సంస్థకు చెందిన నాయకులు సభ్యులు తమ తమ సందేశాలు వినిపించారు. రంజాన్ మాసంలో మాస్ కమిటీ ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గంలో నిరుపేదలను గుర్తించి వారికి రంజాన్ తోఫా అందించినట్లు తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాస్ కమిటీ సభ్యులు రైస్ మిల్లు రఫీ, మాజీ కౌన్సిలర్ సరిటాల మౌలాలి, ముస్లిం మైనార్టీ నాయకులు సిమెంట్ షరీఫ్, బిగ్ బాస్, ఇమామ్ సాహెబ్ (బీమా) ఎస్ ఎం భాషా, హోటల్ మహమ్మద్, బంగారు అంగడి సద్దాం హుస్సేన్, హబీబ్ తదితర ముస్లిం సోదరులు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ...

బోధన్, మార్చి21 (విజన్ ఆంధ్ర) : బోధన్ డివిజన్ పరిధిలోని ఈద్గాలు ప్రధాన ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లను నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉ ఒడేందుకు భారీగా పోలీసు బలగాలను మోహరించడం జరిగిందన్నారు. ప్రజలకు క్షేత్రస్థాయి నుండి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ నియంత్రణ పట్ల, పార్కింగ్ భద్రత చర్యలను ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పండుగ దృష్ట్యా మార్కెట్లు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో షీ టీమ్స్ ద్వారా నిఘా ఉంచడంతో పాటు, సీసీ కెమెరాల ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనించాలని సంబంధిత సిబ్బంది కి సూచించారు. ప్రజలందరూ శాంతియుతంగా, సోదరభావంతో పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఈద్గాల వద్ద ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బోధన్ ఏ.సి.పి. శ్రీనివాస్, సిఐ వెంకటనారాయణ ఎస్సైలు తదితరులు ఉన్నారు.



# ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

దౌల్తాబాద్, మార్చ్ 21(విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని ముత్యంపేట్ గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు గ్రామ సర్పంచ్ తొండంగి సునీత స్వామి. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి దిశగా చేపడుతున్న ఈ కార్యక్రమం గ్రామ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ అభివృద్ధి పనులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు దేవుడి లావణ్య నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ తొండంగి కరుణాకర్, మాజీ సర్పంచ్ బండి రాజు, వార్డు సభ్యులు జెర్ర శ్రీకాంత్, ముత్యాల శేఖర్, పంచం ప్రశాంత్ తదితరులున్నారు.

# హనుమాన్ మండల పూజ లో పోచారం కుటుంబ సభ్యులు.



బాన్సువాడ మార్చి 21 (విజన్ ఆంధ్ర). హనుమాన్ మండల పూజా కార్యక్రమంలో శనివారం పోచారం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. బాన్సువాడ పట్టణ కేంద్రం లోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణం లో హనుమాన్ దీక్ష పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ దుర్గా ప్రసాద్ స్వామిజి ఆధ్వర్యం లో శ్రీ ఆంజనేయ స్వామి దీక్ష స్వాముల సామూహిక మహా మండల పూజ అష్టోత్తర శత కుండాత్మక (108) సుందర కాండ పారాయణ సహిత 162వ హనుమాన్ మహాయజ్ఞం లో కుటుంబ సమేతం గా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. పోచారం శంభు రెడ్డి - శ్రీమతి ప్రేమల దంపతులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ ఆంజనేయ స్వామి దీక్ష స్వాముల సామూహిక మహా మండల పూజ లో పాల్గొన్న బాన్సువాడ పట్టణ, నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు

# కొండగట్టు అంజన్న ఆలయానికి స్వాముల పాదయాత్ర

ముధోల్:21మార్చ్:విజన్ ఆంధ్ర : మండలంలోని బోరిగాం గ్రామానికి చెందిన 21 మంది అంజన్న దీక్ష స్వాములు శనివారం జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్న స్వామి సన్నిధికి పాదయాత్రను బయలుదేరారు. ఈ సందర్భంగా గురుస్వామి రవి యాదవ్ ఆధ్వర్యంలో ఇరుముడులను కట్టుకొని స్వాములు పాదయాత్రగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర మూడు రోజులపాటు చేసి అంజన్న స్వామికి ఇరుముడులను చెల్లించుకుని మొక్కులు తీర్చుకుంటామని తెలిపారు. ఈ పాదయాత్రలో అంజన్న స్వాములు శ్రీధర్, జగన్, అఖిల్, ముఖేష్ గౌడ్, సాయికుమార్, ముత్యం, రంజిత్, ప్రసాద్, వంశీ, సాయి ప్రసాద్ తో పాటు తదితరులు ఉన్నారు.



## ఉప్పత్తి శంకర్ రెడ్డి ని పరామర్శించిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు



బద్వేలు, మార్చి 19 (విజన్ ఆంధ్ర) అట్లూరు మండలంలోని మన్యం వారి పల్లె గ్రామానికి చెందిన ఉప్పత్తి శంకర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ నెల్లూరు అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శనివారం ఉదయం నెల్లూరు వెళ్లి అపోలో ఆసుపత్రిలో శంకర్ రెడ్డిని పరామర్శించారు ఈ సందర్భంగా శంకర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అక్కడి వైద్యులను అడిగి తెలుసుకొని అవసరమైన మెరుగైన చికిత్స అందించాలని వారికి సూచించారు అనంతరం శంకర్ రెడ్డి తో మాట్లాడి ఆయనకు ధైర్యం చెబుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆరవ శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా సిసి రోడ్డు ప్రారంభించిన సర్పంచ్ ఆకుల సంతోష నవీన్ కుమార్



చిన్న శంకరం పేట (విజన్ ఆంధ్ర )21:మండల కేంద్రంలో ని రుద్రారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు ప్రారంభించిన సర్పంచ్ ఆకుల సంతోషాన్ని నవీన్ కుమార్ వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా వారన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పుల్లగళ్ల నరసింహులు వార్డు మెంబర్లు సత్తయ్య బాలు కరేలాలు రామవ్వ ప్రవీణ్ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

## చర్లలో ఏప్రిల్ 2 నుండి మెగా క్రికెట్ టోర్నమెంట్

### పోస్టర్ ఆవిష్కరించిన సిఐ రాజు వర్మ

చర్ల, మార్చి 21 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలో ఏప్రిల్ 2, 2026 నుండి భారీ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఈ క్రికెట్ టోర్నమెంట్ కు సంబంధించిన పోస్టర్ని ఆవిష్కరించి సిఐ రాజు వర్మ అభినందనలు తెలియజేశారు,

?చర్ల యువత మరియు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు బోర పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు.

?ఈ టోర్నమెంట్ చర్ల గ్రామంలోని పోలీస్ క్రీడా మైదానం మరియు గడింకోట మైదానాల్లో జరగనుంది.

?విజేతగా నిలిచిన జట్టుకు ప్రథమ బహుమతిగా ?60,000 నగదుతో పాటు ఆకర్షణీయమైన షీల్డ్ అందజేస్తారు.

?రన్నరప్ జట్టుకు ద్వితీయ బహుమతిగా ?40,000 నగదు మరియు షీల్డ్ బహుకరించనున్నారు.

?మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గెలుచుకున్న క్రీడాకారుడికి ?3,116 నగదు పురస్కారం లభిస్తుంది.

?ప్రతి మ్యాచ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌తో పాటు ?500 నగదు బహుమతి ఉంటుంది.

?ఈ టోర్నమెంట్‌లో కేవలం 12 టీమ్‌లకు మాత్రమే అవకాశం ఉండగా, రిజిస్ట్రేషన్ ఫీజును ?5,000 గా నిర్ణయించారు.

?ఆసక్తి గల జట్లు ఈ నెల 29వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

?క్రీడాకారులు తప్పనిసరిగా స్పోర్ట్స్ డ్రెస్ మరియు షూస్ ధరించాలని, అన్ని మ్యాచులు గురు లేజర్ బాల్‌తో జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నర్సిరెడ్డి , కొత్తపల్లి ఆంజనేయులు, సీనియర్ జర్నలిస్టులు జవ్వాజి మురళీ, కోడిరెక్కల వెంకటేశ్వర్లు , ధోని మరియు బొల్ల వినోద్ , కాకి అనిల్, చంటి, తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

### - ముస్లిం సోదరీ సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

### - బి ఆర్ ఎస్ పార్టీ మండల ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్

పెన్ పహాడ్, మార్చి 21(విజన్ ఆంధ్ర) మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగను మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లిం సోదర సోదరీమణులు ఈద్గాలో ప్రార్థనలు జరిపినారు. ముస్లింల పవిత్ర పండుగ అయిన రంజాన్ పర్వదినాన్ని మండల ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులకు పెన్ పహాడ్ మండల బి ఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతారంలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న తర్వాత ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ పవిత్రతకు త్యాగానికి చిహ్నమని ఈ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని అన్నారు. సేవ దృక్పథ భక్తి ప్రవత్తులు, సోదర భావాలు మతసామరస్యాన్ని చాటి చెప్పే ఈ పండుగను మండల ముస్లిం సోదర సోదరీమణులు అందరూ సంతోషంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎండి షరీఫ్, షేక్ చాంద్ జానీ మియా,హుస్సేన్,అక్బర్, షఫీ, ఖాదర్ యాకూబ్. మదర్,సయ్యద్, లతీఫ్, మరి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో స్నేహశీలి రాదయ్య

అనంతగిరి, మార్చి 21(విజన్ ఆంధ్ర) : మనుషులతో మమేకమై కాంగ్రెస్ పార్టీకి విశిష్ట సేవలు అందించిన మట్టపల్లి రాదయ్య మరణం పార్టీకి తీరని లోటు అని అనంతగిరి మండలం పాలవరం గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ అన్నారు. ఇటీవల కొద్దిరోజుల క్రితం రాదయ్య మనస్థాపంతో బలవన్మరణానికి పాల్పడి మృతి చెందారు. ఈ మేరకు శనివారం దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేష్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ పార్టీలో ప్రతి ఒక్కరితో స్నేహభావంతో మెగిలిన వ్యక్తిని గుర్తు చేశారు. ఎన్నికలవేళ రాదయ్య చేసిన కృషి కాంగ్రెస్ పార్టీ గుర్తుంచుకుంటుందని ఆయన తెలిపారు. స్నేహశీలిగా ప్రతి ఒక్కరితో కలిసి పోయే వ్యక్తి రాధయ్య అని అలాంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి నరేష్, రెడ్డిమల్ల రాజ,సతీష్,ఉపేందర్ ,అంజయ్య,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు...

బోధన్,మార్చి 21 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలో రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ వేడుకలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. మార్చి 19న నెలవంక కనిపించకపోవడంతో, ముస్లిం సోదరులు 30 రోజుల ఉపవాస దీక్షలను పూర్తి చేసుకుని, శనివారం పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం పట్టణ శివారులోని ఈద్గా వద్ద వేలాది మంది ముస్లింలు సామూహిక ఈద్ నమాజ్ నిర్వహించారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# నార్నూర్ లో 24 గంజాయి మొక్కలు స్వాధీనం



**నార్నూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, నిందితుని అరెస్టు, రిమాండ్ తరలింపు.**

**గంజాయి మొక్కల విలువ దాదాపు 2.4 లక్షలు**

**గంజాయి రహిత జిల్లాకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.**

**గంజాయి పండించిన వారికి ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు.**

**--- ఇన్చార్జి నార్నూర్ సిఐ ఎం ప్రసాద్**

నార్నూర్, మార్చి 21,(విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో గంజాయి సాగుపై ఇన్చార్జి నార్నూర్ సిఐ ఎం ప్రసాద్ వివరాలను తెలియజేశారు.

నార్నూర్ మండల పరిధిలోని మాలేపూర్ గ్రామంలో అక్రమంగా సాగు చేస్తున్న పంట చేలలో సాగు చేస్తున్న గంజాయి ని నార్నూర్ పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. లివివరాలలోకి వెళితే....

మాలేపూర్ గ్రామానికి చెందిన నిందితుడు మెర్సట్ బాలాజీ (44), తండ్రి భీమ్ రావు అనే వ్యక్తి తన వ్యవసాయ భూమిలో జొన్న పంట మధ్యలో యధేచ్చగా గంజాయి సాగు చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో, నార్నూర్ ఎస్సై సాయి ఆధ్వర్యంలో ని బృందం తనిఖీలు నిర్వహించగా అందులో 24 మొక్కలు లభ్యమైనట్లు తెలిపారు. లభ్యమైన ఒక్కో మొక్క విలువ బహిరంగ మార్కెట్లో దాదాపుగా రూ. 10,000 వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ సోదాల్లో సుమారు 1 నుండి 4 అడుగుల ఎత్తు పెరిగిన 24 గంజాయి మొక్కలను గుర్తించారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 2,40,000/- ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు.

నిందితుని పై నార్నూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి, స్వాధీనం చేసుకున్న గంజాయిని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్లో ఎస్ఐ శ్రీ సాయి తో పాటుగా, ఏఎస్ఐ గణపతి, కానిస్టేబుల్లు సుధాకర్ రెడ్డి, కృష్ణ, స్వరాజ్ కుమార్ పాల్గొన్నారు.

మండలంలో ఎవరైనా చట్టవిరుద్ధంగా గంజాయి సాగు చేసినా లేదా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటాం. ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తాం అని హెచ్చరించారు. అక్రమంగా గంజాయి సాగు చేసిన వారిపై చర్యలు తీసుకుంటూ వారికి ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు.

యువత, ప్రజలు గంజాయి, మాదకద్రవ్యాల బారిన పడకుండా సక్రమమైన మార్గంలో ప్రయాణించాలని సూచించారు.

## ఈ నెల 25న బాన్సువాడ బజార్ వేలం

బాన్సువాడ మార్చి 21 (విజన్ ఆంధ్ర). ఈనెల 25న బాన్సువాడ అంగడి బజార్ వేలం పాట నిర్వహిస్తున్నట్లు శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వారాంతపు సంత, రోజువారి సంత, పశువుల, మేకల, గొర్రెల, సొంత తో పాటు మల్టీ జనరేషన్, చిల్డ్రన్ పార్కుల నిర్వహణ కోసం వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ఎవరైనా ఆసక్తి ఉన్నవారు ఈనెల 24 లోపు 10,000 డిడిని మున్సిపల్ కార్యాలయం లో అందజేయాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకట్ రెడ్డి కోశాధికారిగా రఘురాం ఎన్నిక పట్ల హర్షం

అచ్చంపేట మార్చి 21 ( విజన్ ఆంధ్ర) కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బల్మూర్ మండలానికి చెందిన మాల్ రెడ్డి వెంకట్ రెడ్డి ఎన్నికైనారు ప్రస్తుతం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు ఈ సందర్భంగా శుక్రవారం బాణాల కొండనాగుల గ్రామాల సర్పంచులు దేశ నాయక్ కాట్రావత్ పద్మ మండల నాయకులు కార్యకర్తలు వెంకటరెడ్డికి శాలువాతో సన్మానం చేసి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు

అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో అచ్చంపేట పట్టణానికి చెందిన కటకం రఘురాం కోశాధికారిగా నియమితులయ్యారు సందర్భంగా నాయకులు కార్యకర్తలు ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారం వల్ల జిల్లా పార్టీలో చోటు దక్కడం జరిగిందని వెంకటరెడ్డి రఘురాం ఈ సందర్భంగా పేర్కొన్నారు తమపై నమ్మకంతో గౌరవంతో తమకి పదవులు కట్టబెట్టడం జరిగిందని అన్నారు రఘురాం ప్రస్తుతం అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు

## కలలు కంటూ శ్రమించాడు

### కళా రంగంలో చలన చిత్ర దర్శకుడిగా గ్రామీణ యువకుడు దేశెట్టి రంజిత్ కుమార్

విజన్ ఆంధ్ర(21)హైదరాబాద్ మానవుని జీవన ప్రయాణంలో చలనచిత్ర రంగం ముఖ్య పాత్ర పోషిస్తుంది, కలలకు పుట్టినిల్లుగా కలలకు పురుడు పోసే నైపుణ్యం గల గ్రామీణ యువకులు ఎంతో మంది ఉన్నారు, కానీ ఇందులో తమను తాము నిరూపించు కోవాలంటే కలలు కనడమే కాదు ఎంతో కఠోరమైన శ్రమ కూడా అవసరమే, చిన్ననాటి నుండే కన్న కలలను తక్కువ వయస్సు లోనే సాధించిన యువకుడు రంజిత్ కుమార్

రంజిత్ కుమార్ నేపథ్యం:

నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామానికి చెందిన సామాన్య రైతు, దేశెట్టి జనార్దన్ భద్రమ్మ దంపతులకు మొదటి సంతానంగా,1989లో జన్మించాడు, మొదటి నుండి గ్రామంలోని విద్యను అభ్యసిస్తూ కలలపై మక్కువతో కళా రంగం వైపు ఆలోచించడం మొదలు పెట్టాడు, సాధారణ కుటుంబంలో జీవనం సాగిస్తూ పాఠశాల విద్యను పూర్తి చేసుకొని ఉన్నత విద...

## ముధోల్ లో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

ముధోల్,మార్చ్ 21:విజన్ ఆంధ్ర : :రంజాన్ పర్వదినాన్ని మండల కేంద్రమైన ముధోల్ తో పాటు ఆయా గ్రామాల్లో శనివారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతోఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్దకు అధికసంఖ్యలో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలుతెలుపుకున్నారు.మాత పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. 30రోజులపాటు కఠోర ఉపవాసదీక్షలు ఉ ండిఅల్లాఅనుగ్రహంపొందుతారని తెలిపారు.రంజాన్ పండుగను పురస్కరించుకొని గ్రామ పంచాయతీ సర్పంచ్ షబానా ఎజాజ్ ఉ ద్దీన్,ఈఓ అన్వర్ , సిబ్బంది తాగునీటి వసతి కల్పించడంతో పాటు గ్రామ పరిసరాలను స్వచ్ఛం చేశారు.ఈద్గా వద్ద ముధోల్ సిఐ రవీందర్ నాయక్ , ఎస్సై పెర్సిస్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ తోనే మైనారిటీల సంక్షేమం

### -మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు : నల్లమోతు సిద్దార్థ..

మిర్యాలగూడ, మార్చి 21 (విజన్ ఆంధ్ర) : బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తోనే మైనారిటీల సంక్షేమం సాధ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ ఈద్గా, అవంతీపురంలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా నల్లమోతు సిద్దార్థ మాట్లాడారు. అవంతీపురం ఈద్గా అభివృద్ధి కోసం కేసీఆర్ సర్కార్ అవసరమైన నిధులను మంజూరు చేసిందన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని పునరుద్ఘాటించారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ మానం శాంతి,ప్రేమ,దయ , సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని,తెలంగాణలో గంగా జమునా తహజీబ్ కు రంజాన్ పర్వదినం ప్రతీక అని నల్లమోతు సిద్దార్థ తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం కేసీఆర్ సర్కార్ అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు ముస్లింల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, నేటికీ గుణాత్మక ఫలితాలనిస్తున్నాయని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలంతా భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని నల్లమోతు సిద్దార్థ ఆకాంక్షించారు. నల్లమోతు సిద్దార్థ వెంట తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ డిఫెండర్, నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మగ్దూం పాషా, కౌన్సిలర్ మొహమ్మద్ ఇలియాజ్, సాధినేని శ్రీనివాస్ రావు, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్, ఫణి కుమార్, సలీం, గయాజ్,శ్రవణ్, జానీ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను వేరుచేసి తడి చెత్త పొడి చెత్తను పురపాలక వాహనానికి అందించాలి

### పురపాలక చైర్ పర్సన్ దండి లక్ష్మి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 21: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో 4 వ వార్డులో చెత్త విభజనపై అవగాహన సదస్సు ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను వేరు చేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని, నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని,ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని, ఇంటి వద్దనే తడి చెత్తతో ఎరువు తయారు చేసుకోవాలని, తయారు చేసుకున్న ఎరువును ఇంటిలోని మొక్కలకు వాడుకోవచ్చని, ఇంటిలోని చెత్త వేరు చేసే బాధ్యత ఇంటి యజమానులదే అని, హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛ హుస్నాబాద్ పట్టణంగా తయారు



చేయడంలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు పిల్లి తిరుపతి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవికుమార్, బసిల్ ఫౌండేషన్ సూపర్వైజర్ నవీన్, ఆర్పి శోభ, జవాన్ సారయ్య మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రసాంస్కృతిక విభాగం కన్వీనర్ గా జి లక్ష్మణ్ కుమార్

చర్ల, మార్చి 21 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సాహిత్య, సాంస్కృతిక సంస్థ 'శ్రీ శ్రీ కళావేదిక' తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనర్గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలానికి చెందిన ప్రముఖ కళాకారుడు, విద్యావేత్త జి. లక్ష్మణ్ కుమార్ నియమితులయ్యారు. ఈ నియామకం పట్ల స్థానిక కళాకారులు, సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

–అద్భుత కళా ప్రస్థానం

లక్ష్మణ్ కుమార్ కేవలం ఒక పదవికే పరిమితం కాకుండా, అపారమైన ప్రతిభావంతుడు. సుమారు 60 మంది సినీ, రాజకీయ ప్రముఖుల గళాలను యథాతథంగా పలికించగల అద్భుతమైన కంఠస్వరం (మిమిక్రీ) ఆయన సొంతం. కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో 2003 సంవత్సరం లో నిర్వహించిన యువజన ఉత్సవాలలో మిమిక్రీ ప్రదర్శన చేసి మిమిక్రీ మాంత్రికుడు నేరెళ్ళ వేణుమాధవ్ చేతుల మీదుగా ప్రశంసా అందుకున్నారు, కళాకారుడిగానే కాకుండా, కలం పట్టిన కవిగా 300లకు పైగా పాటలను సుమారు 1000 కవితలకు పైగా రచించి తన సాహితీ తృష్ణను చాటుకున్నారు.

?ప్రఖ్యాత వేదికలపై ప్రదర్శనలు

హైదరాబాద్లోని ప్రతిష్టాత్మక రవీంద్ర భారతి, త్యాగరాయ గానసభ (చిక్కడపల్లి), పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, విజయవాడ మరియు ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రం, ప్రసాద్ కలర్ లాబ్ హైదరాబాద్ వంటి ఎన్నో వేదికలపై వందలాది ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.

విద్యావేత్తగా, జర్నలిస్టుగా రాణింపు

ఆయన విద్యాభ్యాసం కూడా ఎంతో స్ఫూర్తిదాయకం. ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (పొలిటికల్ సైన్స్), బి.ఇడి మరియు ఎల్.ఎల్.బి (ఎల్ ఎల్ బి) వంటి ఉన్నత విద్యను పూర్తి చేసి, ప్రస్తుతం ఒక కళాశాలకు ప్రిన్సిపాల్గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సామాజిక స్పృహతో జర్నలిస్టుగా కూడా తన కలాన్ని సంధిస్తు ,గళాన్ని వినిపిస్తూ అడుగులు

**విభిన్న కళలకు గాను రాష్ట్ర స్థాయి లో గుర్తింపు**

**ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ?శ్రీ శ్రీ కళావేదిక తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనర్గా జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యం లో నియామకం**

**మారుమూల ఏజెన్సీ ప్రాంతం చర్ల యువకుడు నియామకం కావడం పలువురు ప్రశంసలు**

**కృతజ్ఞత తెలిపిన జి. లక్ష్మణ్ కుమార్**



వేస్తున్నారు. షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ గా నటుడిగా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు

సకల కళలకు అద్దం పట్టేలా రూపం ఇచ్చే కళాభిమానికి శ్రీ శ్రీ కళావేదిక సంస్థ ద్వారా రాష్ట్ర స్థాయిలో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక విభాగ కన్వీనర్ గా నియమించినందుకు శ్రీ శ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్ (సి ఈ ఓ) కి మరియు జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి యశోభూషణం కి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. 9 దేశాల్లో 15,000 మంది సభ్యులతో విస్తరించి ఉన్న ఈ సంస్థ ద్వారా తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి, తెలంగాణ కళాకారుల గుర్తింపునకు నిరంతరం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.






ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి వరంగల్ జిల్లా

ఆదివారం, మార్చి 22 - 2026




# గ్యాస్ మోసం ..

- డెలివరి చేయకున్నా చేసినట్లు మెస్సేజులు
-ఏజెన్సీల మాయాజాలం
-హొటల్స్‌కు అమ్ముకుంటున్న ఏజెన్సీలు
- బ్లాక్ దందాకు తెరదీసిన నిర్వాహకులు
-ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు

అధికారులు ఫోకస్‌పెట్టిన ఫలితం శూన్యం





2లో

సోదర భావం ఆధ్యాత్మికతకు ..

# ప్రతీక రంజాన్

- మంత్రి కొండా సురేఖ
- వరంగల్ లోని వివిధ ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు



2లో

అడవుల సంరక్షణ ..

# అందరి బాధ్యత ..

- ఇళ్ల దగ్గర మొక్కలు నాటండి
- పర్యావరణాన్ని కాపాడండి

కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయ్




3లో

# గ్యాస్ మోసం...

డెలివరీ చేయకున్న చేసినట్లు మెసేజ్
ఏజెన్సీల మాయాజాలం
హోటల్లు అమ్ముకుంటున్న ఏజెన్సీలు
బ్లాక్ దందాకు తెరసిన నిర్వాహకులు
ఇబ్బందులు పడుతున్న వినియోగ దారులు
అధికారులు ఫోకస్ పెట్టినా ఫలితం శూన్యం

**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి21(విజన్ ఆంధ్ర) :** గ్యాస్ కొరతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. గ్యాస్ కోసం ప్రజలు ఏజెన్సీల ముందు బారులు తీరి కనిపిస్తున్నారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ కు తీవ్ర కొరత ఏర్పడటంతో.. వారంతా ఏజెన్సీలతో కుమ్మక్కై డొమస్టిక్ గ్యాసులను బ్లాక్ లో కొనేస్తున్నారు. దీంతో గృహ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ రేట్లకు గ్యాస్ అమ్ముతూ దళారులు దండుకుంటున్నారు. బ్లాక్ మార్కెట్టు ను నిరోధించడానికి ప్రభుత్వం అత్యవసర వినియోగదారుల చట్టాన్ని అమలు చేస్తున్నప్పటికీ గ్యాస్ ఏజెన్సీలు వాటిని పట్టించు కోవడం లేదు. అక్రమంగా గ్యాస్ ను రీఫిల్లింగ్ చేసే వారు కూడా ఈ కొరత పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. బుక్ చేసుకున్న వారం పది రోజులకు కూడా గ్యాస్ సిలిండర్ డెలివరీ కాకపోవడంతో వినియోగదారులు ఏజెన్సీల వద్దకు పరుగులు తీస్తున్నారు. ఉదయం నుంచి గ్యాస్ కోసం పడిగాపులు కాస్తున్నా, సరిపడే గ్యాసు లేక చాలా మంది ఉట్టి చేతులతో వెనుదిరుగుతున్నారు.

## టైం చూసి నొక్కేస్తున్నారు..

గ్యాస్ ఏజెన్సీలు టైం చూసి నొక్కేస్తున్నారు. యుద్ధ ప్రభావంతో గ్యాస్ కొరత వస్తోందనే వార్తలు వైరల్ కావడంతో ఏజెన్సీలు అలర్ట్ అయ్యాయి. గ్యాస్ బుక్ చేసుకున్న వారికి సిలిండర్లు సరఫరా చేయకుండా వ్యాపారులకు ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే... ఏదో మిస్టేక్ అయి ఉంటుందని దాటవేస్తున్నారు. ఇంకా.. బుక్ చేసుకొని పది రోజులు దాటిన సిలిండర్ ఇంటికి రావడం లేదు.. ఇదేంటంటే గ్యాస్ కొరత అంటూ దాటవేస్తున్నారు.



## తెలివి మీరిన ఏజెన్సీలు..

గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు తెలివి మిరిపోయారు. గ్యాస్ బుక్ చేసుకొని కస్టమర్లకు బుక్ చేసుకున్నట్లు ఓటీపీలు వస్తున్నారు. హన్మకొండ నగరంలోని ఓ ఏజెన్సీ వద్ద ఇటీవల ఓ కస్టమర్ ఈ విషయమై అందోళనకు దిగాడు. తాను గ్యాస్ బుక్ చేయలేదని, అయినా ఓటీపీ ఎలా వచ్చిందంటే? ఏజెన్సీ నిర్వాహకులు నీళ్లు నమిలారు. గ్యాస్ బుక్ చేసుకొని వారి పేరిట సైతం ఏజెన్సీ నిర్వాహకులు బుక్ చేసి సిలిండర్లను అమ్ము కుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నారు. గ్యాస్ కొరతపై అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంద హని, కఠిన చర్యలు తీసుకుంటే తప్పా.. సరైన సమయా నికి గ్యాస్ సరఫరా చేయరని ప్రజలు అంటున్నారు.





# సోదరభావం, ఆధ్యాత్మికతకు ప్రతీక రంజాన్

### మంత్రి కొండా సురేఖ

### వరంగల్‌లోని వివిధ ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 21(విజన్ ఆంధ్ర):** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ నగరంలో పండుగ వాతావరణం నెలకొంది. శనివారం ఉదయం ముస్లిం సోదరులు ఈద్గాలకు చేరుకుని సామూహిక ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఎల్‌బీ నగర్, మట్టెవాడ (పోతన నగర్), మరియు ఖిలా వరంగల్ ఈద్గాలను మంత్రి సందర్శించారు. అక్కడ ప్రార్థనలు ముగించుకున్న ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ చెప్పారు.
ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావం, దాతృత్వం మరియు ఆధ్యాత్మికతకు ప్రతీక అని అన్నారు. క్రమశిక్షణతో కూడిన ఉపవాస దీక్షలు ముగించుకుని జరుపుకునే ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటున్నానని ఆకాంక్షించారు. మత సామరస్యాన్ని చాటుతూ అందరూ కలిసికట్టుగా పండుగను జరుపుకోవడం సంతోషదాయకమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్లు, ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ప్రార్థనా స్థలాల వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# అడవుల సంరక్షణ అందరి బాధ్యత

**"ఇళ్ల దగ్గర మొక్కలు నాటండి..
పర్యావరణాన్ని కాపాడండి"
కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పిలుపు**

**వరంగల్/హన్మకొండ మార్చి21(విజన్ ఆంధ్ర):** "అడవులను కాపాడటం అందరి బాధ్యతే.. అందుకోసం అడవులకు వెళ్లాల్సిన అవసరం లేదు.. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్దే మొక్కలు నాటి సంరక్షించాలి" అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ స్పష్టం చేశారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు పచ్చదన పరిరక్షణపై స్పష్టమైన దిశను చూపించాయి. హనుమకొండ జిల్లా కాకతీయ జూలాజికల్ పార్క్‌లో తెలంగాణ అటవీ శాఖ, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యంగా ఈ వేడుకలు జరిగాయి. ఫారెస్ట్ కాంప్లెక్స్, సుబేదారి నుంచి కాకతీయ జూపార్క్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా అటవీ శాఖాధికారి బి.లావణ్య జెండా ఊపి ప్రారంభించిన ఈ ర్యాలీ పర్యావరణ ప్రాముఖ్యతను ప్రజలకు చేరవేసింది. ఇళ్ల వద్ద మట్టి పాత్రల్లో నీరు, ఆహారం ఉంచి పక్షులను రక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ సంరక్షణకు కట్టుబడ్డారు.

కార్యక్రమంలో అసిస్టెంట్ క్యూరేటర్ బి.మయూరి, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యులు ఇందారం నాగేశ్వర్ రావు, చెలుపూరి శ్యామ్



సుందర్, పిట్టల రవి బాబు, కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిప్పని రాధిక, జూ పార్క్ అధికారులు సురిదాస్, శివ కుమార్, బీట్ ఆఫీసర్లు శారద, శ్వేత, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### ముస్లింలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తాం

### రంజాన్ ప్రార్థనల్లో ఎమ్మెల్యే మాధవరెడ్డి

**వరంగల్ /నర్సంపేట మార్చి 21(విజన్ ఆంధ్ర) :** రంజాన్ పండుగను పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్ శివారులోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు.ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు హాజరైన ఎమ్మెల్యే, రంజాన్ మాసంలో పాటించే ఉపవాసాలు, ప్రార్థనలు మనసును పవిత్రం చేసి మంచి మార్గంలో నడిపిస్తాయని పేర్కొన్నారు. మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కులమతాలకు అతీతంగా నిరుపేద ముస్లింలకు అధిక సంఖ్యలో ఇందిరమ్మ



ఇళ్లను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ముస్లిం సోదరులు చేసే ప్రతి ప్రార్థనకు అల్లాహ్ ఆశీస్సులు లభించి అందరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. అనంతరం ఈద్గా వద్ద రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, సీసీ ప్లాట్‌ఫామ్ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, మహిళా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి

**వరంగల్ మార్చి21(విజన్ ఆంధ్ర) :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పరకాల పట్టణంలోని ముస్లిం సోదరులకు హృదయపూర్వకంగా ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ పండుగ మానవాళికి శాంతి, ప్రేమ, త్యాగం వంటి గొప్ప విలువలను తెలియజేస్తుందని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు నెల రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఆచరించే ఉపవాస దీక్షలు సమాజంలో క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా, పేదలకు చేసే దానధర్మాలు సామాజిక సమానత్వాన్ని బలపరుస్తాయని తెలిపారు.

తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వ నాయకత్వంలో మత సామరస్యం బలంగా కొనసాగుతోందని, ప్రజలంతా



ఐక్యంగా పండుగలను జరుపుకోవాలని ఆయన కోరారు. సమాజంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మైనారిటీల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం..

### రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్.నాగరాజు

**వర్ధన్నపేట, మార్చి 21 ( విజన్ ఆంధ్ర ):** పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా వర్ధన్నపేట పట్టణంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక ప్రార్థనల్లో వర్ధన్నపేట



నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదర సోదరీ మణులకు పండుగ శుభాకాంక్షలుతెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు పలుగురికి ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా తో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, క్రమశిక్షణ, దానగుణం, సోదరభావానికి రంజాన్ పండుగ ప్రతీక అని కొనియాడారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి రంజాన్ పండుగ చివరి రోజు పండుగను జరుపుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందంగా గడుపడం సంతోషకరంగా ఉందన్నారు. ఈద్గాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి వసతులు కల్పించడం జరిగిందన్నారు. మైనార్టీల ఆర్థిక స్వావలంబన దిశగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. రంజాన్ కానుకగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మైనార్టీ వర్గానికి కేటాయించిన నూతన గృహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని, రంజాన్ పర్వదినాన ఆ కుటుంబాన్ని కొత్త ఇంటిలోకి పంపడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న పర్వతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్



**పర్వతగిరి, మార్చి 21 ( విజన్ ఆంధ్ర ):** పర్వతగిరి మండలంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ దౌలత్ నగర్ , సోమవారం, పర్వతగిరి,కల్లేడ గ్రామాలలో ఈద్గాల వద్దకు వెళ్లి ముస్లిం సోధరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపినారు. మండల కాంగ్రెస్అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, శాసనసభ్యులు కేఆర్ నాగరాజు సారథ్యం లో ముస్లింల సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ నెల రోజులు ముస్లింలు తెల్లవారుజాము (సహర్) నుండి సూర్యాస్తమయం (ఇఫ్తార్) వరకు ఆహారపానీయాలు తీసుకోకుండా కఠిన ఉపవాస దీక్ష (సామ్) పాటిస్తూ, ప్రార్థనలు, దానధర్మాలు చేస్తారు. ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని నమ్ముతారు. ఆత్మనిగ్రహం, దైవభక్తి మరియు పేదల కష్టాలను అర్థం చేసుకోవడానికి ఉపవాసం ఉంటారు. తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు పంచిపెట్టడం రంజాన్ ప్రత్యేకత. రంజాన్ నెల చివరలో, నెలవంక కనిపించిన తర్వాత వచ్చే పండుగ, దీనినే 'ఈద్-ఉల్-ఫితర్' అని పిలుస్తారు, ఇది ఉపవాస దీక్ష ముగింపును సూచిస్తుంది. మానవత్వానికి అద్దంపట్టే సోదరభావాన్ని, క్రమశిక్షణను ఈ పండుగ చాటి చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు ముజావర్లు, మసీద్ అధ్యక్షులు, మత పెద్దలు, వారితో పాటు మాజీ జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ అలీ, యాకు బ్బాషా, అంకుష్, గౌస్పాష, యాకూబ్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించిన విద్యాభారతి హైస్కూల్ విద్యార్థిని

**సంగెం,మార్చి 21 విజన్ ఆంధ్ర :** ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా శనివారం హన్మకొండ జూలజికల్ పార్కులో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటిల్లో సంగెం మండల కేంద్రంలోని విద్యాభారతి హైస్కూల్ విద్యార్థిని బి.జాహ్నవి ద్వితీయ బహుమతి సాధించింది సత్తా చాటింది. ఏడవ తరగతి చదువుతున్న జాహ్నవి సీనియర్ విభాగంలో డ్రాయింగ్ పోటిల్లో ప్రతిభ కనబరిచిన సందర్భంగా హన్మకొండ కలెక్టర్ చహాట్ బాజ్, అటవీ శాఖ అధికారి లావణ్య చేతుల మీదుగా బహుమతి అందుకుంది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.




# రంజాన్ మాసం మనిషిని మంచితనం, క్రమశిక్షణ వైపు నడిపిస్తోంది





## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న అన్నారం సర్పంచ్ గాడిపెల్లి మహేందర్

**పర్వతగిరి మార్చి 21 ( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గా ప్రముఖ యాత్ర స్థలమైన దర్గాలో రంజాన్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదరులతో స్థానిక సర్పంచ్ గాడి పెల్లి మహేందర్ కలిసి ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు.సర్పంచ్ గాడి పెల్లి మహేందర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ఆధ్యాత్మికత, సహనం, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్న తరుణంలో రంజాన్ మాసం మనిషిని మంచితనం, క్రమశిక్షణ, పరస్పర గౌరవం వైపు నడిపించే పవిత్ర కాలమనీ గాడిపెల్లి మహేందర్ తెలిపారు.నెల రోజులుగా ముస్లిం సోదర సోదరీమణులు కఠిన ఉపవాస దీక్షలు చేసి ఆకాశంలో నెలవంక దర్శనంతో దేశవ్యాప్తంగా రంజాన్ పండుగ జరుపుకోవడం ఎంతో విశేషమని సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ శుభాకాంక్షలు తెలిపారు.రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం ఒకేచోట చేరి ఇఫ్తార్ చేసుకోవడం ద్వారా మనుషుల మధ్య ప్రేమాభిమానాలు మరింత బలపడతాయన్నారు. మత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించడమే సమాజానికి అసలైన బలం అనిఆయన తెలిపారు.రంజాన్ ఉపవాసం మనకు పేదలబి కష్టాలను గుర్తుచేసి దాతృత్వంబి,సేవాభావం పెంచుతుందని వివరించారు స్నేహపూర్వక వాతావరణంలో ఐక్యతబి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పర్వదినం అందరి ఇళ్లలో గొప్పగా జరుపుకోవాలని గాడి పెల్లి మహేందర్ ఆకాంక్షించారు.తరువాత రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్ కే.మైబెల్లి ఇంట్లో రంజాన్ పండుగ విందు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాడి పెల్లి మహేందర్ తో పాటు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గొడుగు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గొడుగు వినయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోటపోతుల సారంగపాణి,వార్డు సభ్యులు పవన్ కళ్యాణ్, రాపోలు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మునిసిపాలిటీ కౌన్సిలర్లు గుజ్జ వీర రాఘవరావు , సిలివేరు కుమారస్వామి యాదవ్





**వర్ధన్నపేట, మార్చి 21 ( విజన్ ఆంధ్ర ):** వర్ధన్నపేట నియోజకవర్గంలో వర్ధన్నపేట మండల మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్ కుటుంబ సభ్యులు ఎండి షబ్బీర్ ఎండి అక్బర్ రంజాన్ పండుగ సందర్భంలో ఆహ్వాన మేరకు బిఆర్ ఎస్ పార్టీ మున్సిపాలిటీ కౌన్సిలర్లు గుజ్జ వీర రాఘవరావు , సిలివేరు కుమారస్వామి యాదవ్, తిరుపతి సురేష్, చిలివేరు రామ -రాజశేఖర్, తుమ్మల అరుణ -శ్రీధర్, బానోతు జ్యోతి -నవీన్ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులకు తెలిపి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజ్జ వీర రాఘవరావు , సిలివేరు కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ...రంజాన్ మాసం పవిత్రత, నియమ నిష్ఠలు, దాన ధర్మాల ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఉపవాస దీక్షల ద్వారా మనస్సును, ఆలోచనలను పవిత్రం చేసుకునే ఈ పవిత్ర మాసం ప్రతి ఒక్కరికి ఆత్మశుద్ధి, సహనం, సేవాభావం నేర్పుతుందని అన్నారు.సమాజంలో శాంతి, సౌహార్దం, సోదరభావం పెంపొందించే ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో, ఐక్యంగా జీవించడం మన సంస్కృతి గొప్పతనమని ఆయన పేర్కొన్నారు.
రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదర సోదరీమణుల ప్రార్థనలు సమాజానికి శాంతి, శ్రేయస్సు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పవిత్ర మాసంలో అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం, దాన ధర్మాలు చేయడం ద్వారా మానవత్వం మరింత బలపడుతుందని తెలిపారు.అంతేకాకుండా, రాష్ట్ర ప్రజలందరికీ రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పండుగ ప్రతి ఇంట ఆనందం, సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు.
ఈ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల యాకయ్య, వర్ధన్నపేట పట్టణ మున్సిపాలిటీ సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు శ్రీధర్ యాదవ్, మేకల శ్రీనివాస్ తదితరులు పాలుగోన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో చేనేతకు గుండు సున్నా నేతన్నలంటే ఇంత చులకనా ?

## చేనేతలకు అన్యాయం చేస్తే మూల్యం చెల్లించుకోకతప్పదు

## చేనేత కార్మిక సంఘం రాష్ట్రగౌరవాధ్యక్షుడువెంకట్రాములు

**వరంగల్ మార్చి 21 ( విజన్ ఆంధ్ర ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026- 27 బడ్జెట్లో చేనేత రంగానికి ప్రతిపాదించింది ఏమీ లేదని గుండు సున్నా మాత్రమేనని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. వరంగల్ కొత్తవాడలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగబత్తిని యాదగిరి , కార్యదర్శి రామకృష్ణతో కలిసి వెంకట్రాములు పాత్రికేయులతో మాట్లాడుతూ చేనేతను ఆదుకుంటున్నట్లు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు మాత్రమే చేస్తున్నది తప్ప ఆచరణలో ఏమీ లేదన్నారు. అందుకు రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు కేటాయించింది ఏమిటో చూస్తే అర్థమవు తుందన్నారు. చేనేత మరియు జౌళి శాఖకు కలిపి 257. 56 కోట్లు ప్రతిపాదించారని, అందులో 203. 67 కోట్లు పవర్ లూమ్స్ కార్మికులకు,ఇన్సూరెన్స్ కోసం 17. 7 కోట్లు, హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ హెచ్ ఓ డి 15. 6 కోట్లు ప్రతిపాదించారని వీటన్నిటినీ పరిశీలిస్తే చేనేతలకు కేటాయించిందేమీలేదన్నారు. బడ్జెట్లో ప్రతిపాదించిన కేటాయింపులలో టెక్స్టైల్ రంగానికి కేటాయించినవేనని కానీ చేనేత అని ప్రకటించి మోసం చేయడం దారుణమన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండు కూడా చేనేత రంగాన్ని విస్మరించి నిధులు కేటాయించకుండా తీరని అన్యాయంచేస్తూచేనేతనునిర్మూలించ డానికే కంకణం కట్టుకున్నారన్నారు.ఇప్పటికైనా మిల్లు యజమానుల, బడా పారిశ్రామిక వేత్తల అనుకూల విధానాలను విడనాడి చేనేత రంగాన్ని రక్షించేందుకు బడ్జెట్ సవరించి ప్రత్యేకంగా చేనేతకే 2000 కోట్ల రూపాయలు కేటాయించి చేనేత కార్మికులకు చేతినిండా పని కలిగించి ,పనికి తగిన ప్రతిఫలం అందేట్టుగాచూసి వారి అభివృద్ధికి సంక్షే

మానికి నిర్దిష్టంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అర్హులైన50 సంవత్స రాలు నిండిన చేనేత కార్మికులకు నెలకు 5 వేలు పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించిన చేనేత భరోసా పథకాన్ని అమలు పరచాలని, త్రిఫ్టు పందు పథకం నిధులు జమజేయాలని, తక్షణమే చేనేత సహకార సంఘాలఎన్నికలు నిర్వహించాలని టెస్కోకు పాలక మండలి ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ శాఖలకు అవసరమైన వస్త్రాలను టెస్కో నుండి ఖరీదు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే చేనేతపై జీఎస్టీ రద్దు చేయాలని , రద్దు చేసిన చేనేత సంక్షేమ పథకాలను అన్నింటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిచో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేతన్నల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వెంకట్రాములు హెచ్చరించారు.



# ఏర్పాట్లను పరిశీలించిన సీపీ





## ప్రార్థన కేంద్రాల వద్ద ట్రాఫిక్ ఆంక్షలు

## పోలీస్ గస్తీ,పెట్రోలింగ్ ముమ్మరం

## ఈద్గాలను సందర్శించిన పోలీస్ కమిషనర్

## అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ చర్యలు

**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 21(విజన్ ఆంధ్ర) :**రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం హన్మకొండ లోని బొక్కల గడ్డ, పోతన నగర్ ఈద్గాలను ను సందర్శించారు. రంజాన్ ప్రార్థనలను సజావుగా జరిగేందుకు పోలీస్ అధికారుల చేపట్టిన భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, వరంగల్ ఏ.ఎస్పీ శుభం, హన్మకొండ ఏసీపీ నర్సింహా రావు, ఇన్స్ పెక్టర్లు ఇతర పోలీస్ అధికారులతో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రంజాన్ సందర్భంగా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రార్థన కేంద్రాల వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు గాను ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఎటువంటి మత ఘర్షణలకు అవకాశమివ్వకుండా పోలీస్ గస్తీ, పెట్రోలింగ్ ను ముమ్మరం చేశారు.



## బాల్యమిత్రులను కలిసిన కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల

**వరంగల్,మార్చి 21(విజన్ ఆంధ్ర) :** చిన్ననాటి స్నేహితుడు నూరుల్లాను ఈద్గాలో కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నరసింహా రాములు శనివారం కలిశారు. ఈ సందర్భంగా రంజాన్ వేడుకల్లో ఈద్ ముబారక్ తెలిపారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు



**సంగెం మార్చి 21 విజన్ ఆంధ్ర :** మండలంలోని గవిచర్ల గ్రామంలో ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా శనివారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దాన ధర్మాలతో నెలరోజుల పాటు నియమ నిశ్చలతో గడిపిన ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థ నలో తీగరాజుపల్లి, షాపూర్, లోహిత, రామచంద్రపురం, కాపుల కనపర్తి గ్రామాల ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రంజాన్ పండుగను పురస్కరిం చుకుని కొత్త దుస్తులు ధరించి చిన్న పెద్ద అందరు స్థానికంగా ఉన్న ఈద్గా వద్దకు ముస్లింలు చేరుకొని నమాజు చేసి మత గురువుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులకు మజీద్ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి సంపత్, స్థానిక మాజీ జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, మజీద్ కమిటీ అధ్యక్షులు మ సూద్, మైనార్టీ మండల సెల్ అధ్యక్షులు పాషా, మైనార్టీ నాయకులు ఇస్మాయిల్, సాదిక్ పాషా, రఫీ, బోలెమియా, దస్తగిరి, డాక్టర్ ఖాజా పాషా, జాఫర్, సలీం, గౌస్ పాషా, ముజ్జు, ఫెరోజ్, మోహిన్, లయకల్, మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి రవాణా టిప్పర్, జెసిబి పట్టివేత



**సంగెం మార్చి 21 విజన్ ఆంధ్ర :** మండలంలోని షాపూర్ గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై పోలీసులు ఉక్కు పాదం మోపారు. పోలీసుల సమాచారం మేరకు శనివారం ఎస్సారెస్పీ కెనాల్ అక్రమ మట్టి తవ్వుతున్న సమాచారం మేరకు కెనాల్ వద్దకు ఎస్సై వంశీకృష్ణ, కానిస్టేబుళ్లు శంకర్, కిషోర్ వెళ్లగా విజేందర్ అలియాస్ చింటూ అనే వ్యక్తి ఒక జెసిబి ఒక టిప్పర్ తో మట్టి తీయడానికి సిద్ధంగా ఉండగా వెంటనే పోలీసులు అతని ఎలాంటి అనుమతి పత్రాలు లేకపో వడంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు మట్టి తవ్వకానికి ఉపయోగిస్తున్న ఒక జెసిబి ఒక టిప్పర్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా మట్టిని తవ్విన, రవాణా చేసిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఈద్ ఉల్ ఫితర్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్









**ఐనవోలు, మార్చి 21 ( విజన్ ఆంధ్ర ) :**ఐనవోలు మండలం పున్నేలు గ్రామ సర్పంచ్ ఎండీ ఉస్మాన్ అలీ పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజుల పాటు భక్తి, నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షలు ఆచరించి, ఆనందోత్సాహాలతో ఈద్ ఉల్ ఫితర్ పండుగను జరుపుకుంటున్న సందర్భంగా, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులను ఆప్యాయంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ ముస్లిం సోదరులతో అలయ్ బలాయ్ చేసుకొని పరస్పర ప్రేమాభిమానాలు పంచుకున్నారు. అన్ని మతాల మధ్య సోదరభావం, పరస్పర గౌరవం పెంపొందించడం సమాజ ఐక్యతకు అత్యంత అవసరమని ఆయనపేర్కొన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఆచరించిన ఉపవాసాలు, ప్రార్థనలు అల్లాహ్ స్వీకరించి, సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. అలాగే, పవిత్ర ఈద్ ఉల్ ఫితర్ పండుగ సందర్భంగా సమస్త ప్రజలకు ఆరూరి రమేష్ హృదయపూర్వక పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## భద్రకాళి అమ్మవారికి లక్ష పుష్పార్చన

**మూడో రోజుకు చేరుకున్న వసంత నవరాత్ర మహోత్సవాలు**



**వరంగల్ మార్చ్21(విజన్ ఆంధ్ర) :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవములు నేటితో మూడవ రోజుకు చేరుకున్నాయి. మూడవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపబడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జపహోరీమార్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష మల్లె పూలతో అర్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. నేటి లక్ష పుష్పార్చన కార్యక్రమానికి వరంగల్ ప్రముఖ న్యాయవాది భాస్కరవజ్జుల పురుషోత్తం భవానీ దంపతులు వ్యవహరించారు. రంజాన్ సందర్భంగా సెలవుదినం కూడా కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారని, దేవాలయాన్ని సందర్శించిన భక్తులకు సరిపడు ప్రసాదములు, మంచినీటి సౌకర్యం, క్యూలైన్లు తదితర ఏర్పాట్లు చేసామని ఆలయ కార్యనిర్వాహణ అధికారి రామల సునీత తెలిపారు.

## ప్రమాద బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ మార్చి21(విజన్ ఆంధ్ర) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో విషాద ఘటనకు గురైన కుటుంబానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అండగా నిలిచారు. నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ రంగంపేట కి చెందిన జన్ను మల్లయ్య కొద్ది నెలల క్రితం విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల ప్రమాద బీమా చెక్కును ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నేడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అలాగే, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్,డివిజన్ అధ్యక్షులు సంగీత్, సాంబారెడ్డి,నాణవ ఇంద్ర సేన రెడ్డి నాయకులు సదానందం,క్రాంతి ఉన్నారు.

## వరంగల్‌లో ఈద్ సందడి

**ఉర్దూ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్, డా. అజిత్ మహమ్మద్, మహమ్మద్ అమీర్ సందేశం**





**వరంగల్ మార్చ్21(విజన్ ఆంధ్ర) :**వరంగల్ ఎల్బీనగర్‌లోని గానీ అబ్దుల్లా ఈద్గా వద్ద ఈద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టుల అధ్యక్షుడు మహమ్మద్ సాజిద్ పాషా,డాక్టర్ అజిత్ మహమ్మద్, 21వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ యువ నాయకుడు అమీర్(చోటు) ఆరుషి డాక్టర్ యాకూబ్ పాషా పాల్గొని నమాజ్ చదివి.ప్రార్థనల అనంతరం వారు ఈద్గా ఇమామ్ మౌలానా అతికుర్ రెహమాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ సాజిత్, డా. అజిత్ మహమ్మద్ మహమ్మద్ అమీర్, యాకూబ్ పాషా, మాట్లాడుతూ రంజాన్ నెల ప్రాముఖ్యతను వివరించారు.అల్లాహ్ రంజాన్ నెలలో 30 రోజులపాటు ఉపవాసం ఉండమని ఆజ్ఞాపించడానికి ప్రధాన కారణం, పేదవారు ఎదుర్కొనే ఆకలి, దాహం వంటి కష్టాలను మనం అనుభవించి వారి బాధను అర్థం చేసుకోవడమేనని తెలిపారు. ఈ ఉపవాసం ద్వారా మనలో దయ, సహానుభూతి పెంపొందుతాయని పేర్కొన్నారు. చివరగా, ముస్లిం సోదరులందరికీ రంజాన్ మరియు ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఖిలా వరంగల్ జంక్షన్ ఈద్గాలో ఘనంగా రంజాన్ వేడుకలు

**వరంగల్ మార్చి21(విజన్ ఆంధ్ర) :** వరంగల్ ఖిలా వరంగల్ జంక్షన్ ఖమ్మం రోడ్ లో గల ఈద్గాలో శనివారం రోజున రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య హాజరై రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు నాయకులు తదితరులు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి జబ్బార్ సభ అధ్యక్షతన వహించారు.